www.velthuru.com RNI TEL TEL/ 2019 / 78609 ఆదివారం


# వెలుతురు

రంగారెడ్డి। 14, జనవరి 2024 తెలుగు దిన పత్రిక

సంపుటి: 5 సంచిక: 236, పేజీలు: 12, వెల: రూ.5/-




\- ఎడిటర్




Juluru Dhanalaxmi Balanarayana Goud

State President, Telangana Surpanch Forum(W)

State General Secretary, Telangana Youth Congress, Bharat Jodo Yatri

www.velthuru.com
RNI TEL TEL/ 2019 / 78609
ఆదివారం
# వెలుతురు
రంగారెడ్డి। 14, జనవరి 2024
తెలుగు దిన పత్రిక
సంపుటి: 5 సంచిక: 236, పేజీలు: 12, వెల: రూ.5/-

## జిల్లా ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిసిన కలెక్టర్



**రంగారెడ్డి జిల్లా, (వెలుతురు):** సంక్రాంతి పండుగను పురస్కరించుకుని కలెక్టర్ శశాంక జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. భోగభాగ్యాలనిచ్చే భోగి, సరదాలు పంచే సంక్రాంతి వేడుక ప్రజలందరికీ మరింత ఆనందం పంచాలని ఆకాంక్షించారు. ఈ నూతన సంవత్సరంలో అన్నీ శుభాలే సమకూరాలని, అనుకున్న పనులన్నీ నెరవేరాలని, ఏడాది పొడుగునా ఇంటింటా సిరుల కాంతులు విలసిల్లాలని అభిలషించారు.

## నూతన పారిశ్రామిక కారిడార్లకు అనుమతులు ఇవ్వండి

- కేంద్రమంత్రి పీయూష్ గోయల్‌లో సిఎం రేవంత్ చర్చలు
- హైదరాబాద్-విజయవాడ మధ్య కొత్త కారిడార్‌ను ఆమోదించండి
- హైదరాబాద్ -నాగ్‌పూర్ కారిడార్‌కు తుది అనుమతులు ఇవ్వండి
- ఎన్‌డీసీ, మెగా లెదర్ పార్, ఐఐహెచ్‌టీ మంజూరు చేయండి
- కేంద్రం నుంచి రావాల్సిన బకాయి నిధులను విడుదల చేయండి
- కేంద్రమంత్రి పీయూష్ గోయల్‌కు సీఎం రేవంత్‌రెడ్డి వినతి



**న్యూఢిల్లీ,జనవరి13 (వెలుతురు):** హైదరాబాద్ వయా మిర్యాలగూడ -విజయవాడ నూతన పారిశ్రామిక కారిడార్ ఏర్పాటుకు ఆమోదం తెలపాలని కేంద్ర

మిగతా.. 10లో

## ఇండియా కూటమి ఛైర్మన్‌గా ఖర్గే

- కూటమి సమన్వయకర్తగా నితీష్ కుమార్
- వర్చువల్ సమావేశంలో కీలక నిర్ణయం



**న్యూఢిల్లీ,జనవరి13(వెలుతురు):** ఇండియా కూటమి నేతల వర్చువల్ సమావేశంలో పాల్గొనింది. ఈ మీటింగ్ లో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేను కూటమి ఛైర్మన్ గా నియమించింది. అదే సమయంలో బీహార్ ముఖ్యమంత్రి, జేడీయూ జాతీయ అధ్యక్షుడు నితీష్ కుమార్‌ను కూటమికి సమన్వయకర్తగా ఎన్నిక అయ్యారు. దాదాపుగా కూటమిలోని అన్ని పార్టీల నేతలు ఆయన పేరును ఏకగ్రీవంగా ప్రతిపాదించారు. దీంతో పాటు సీట్ల పంపకంలో ఎదురవుతున్న సవాళ్ల పైనా ప్రధానంగా చర్చించారు. అయితే, కోఆర్డినేటర్ పదవి ప్రతిపాదనపై నితీష్ కుమార్ మొదట మాట్లాడుతూ.. నాకు ఏ పదవి పైనా కోరిక లేదన్నారు.

మిగతా.. 10లో

# పల్లెకు సంక్రాంతి కళ..

### పల్లెకు బయలుదేరిన పట్టణ ప్రజలు

- సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో రద్దీ
- అదనపు బస్సులు నడుతుపున్న ఆర్టీసీ
- తెలంగాణలో మహిళలకు ఉచిత బస్సు
- బోసిపోతున్న జంటనగరాలు





**హైదరాబాద్,జనవరి13 (వెలుతురు):** సంక్రాంతి పండుగ సందర్భంగా పట్టణ వాసులు సొంతూళ్లకు బయలుదేరారు. దీంతో నగరాలు ఖాళీ అవుతున్నాయి. ఈ క్రమంలో బస్‌స్టేషన్లు, రైల్వే స్టేషన్లు జనంతో కిక్కిరిసిపోతున్నాయి. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ప్రయాణికులతో రద్దీగా మారింది. ప్రయాణికులు టికెట్ల కోసం గంటల తరబడి కౌంటర్ల వద్ద పడిగాపులు కాస్తున్నారు. ఈ నేపథ్యంలో రద్దీని తగ్గించేందుకు రైల్వే అధికారులు అదనంగా మరికొన్ని టికెట్ కౌంటర్లను ఏర్పాటు చేశారు. అదనంగా కౌంటర్లను ఏర్పాటు చేసి అందుబాటులోకి తీసుకుని వచ్చారు. అందుకుతగ్గట్లుగా సిబ్బందిని కూడా పెంచారు. రైల్వే స్టేషన్‌లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా రైల్వే పోలీసులు భద్రతను ఏర్పాటు చేశారు. రైల్ల రాకపోకల సమాచారాన్ని ఎప్పటికప్పుడు ప్రయాణికులకు తెలిపేందుకు అదనంగా మరికొంతమంది అధికారులను ఏర్పాటు చేశారు. సంక్రాంతి పండుగకు ప్రజలు సొంత ఊర్లకు వెళుతుండడంతో హైదరాబాద్ ఖాళీ అవుతోంది. శుక్రవారం వేకువజామున కూడా వందలాది వాహనాల్లో పలువురు తమ సొంతూళ్లకు బయలుదేరారు. శనివారం కూడా రద్దీ కొనసాగింది. యధావిదిగానే బస్సు స్టేషన్లు, రైల్వే స్టేషన్లలో రద్దీ కనిపించింది. తెలంగాణ పల్లెలకు వెళ్లేవారు వివిధ రూట్లలో బయలు దేరారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని నగరవాసులు పల్లెబాట పడుతున్నారు. దీంతో పండుగకు ఊరెళ్లే ప్రయాణికులతో రైళ్లు, బస్సులు కిటకిటలాడుతున్నాయి. హైదరాబాద్ నుంచి ఆంధ్రా ప్రాంతానికి వెళ్ళే రోడ్లన్నీ వాహనాలతో కిక్కిరిసిపోతున్నాయి. హైదరాబాద్ - విజయవాడ జాతీయ రహదారిపై శనివారం వేకువ జామున భారీగా వాహనాలు నిలిచిపోయాయి. చౌటుప్పల్ మండలం పంతంగి టోల్ ప్లాజా వద్ద ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. సుమారు రెండు కిలో మీటరు మేర వాహనాలు నిలిచిపోయాయి. టోల్ ప్లాజా వద్ద పది గేట్లు తెరిచినా వాహనాల రద్దీ తగ్గలేదు. ఇప్పటికే ఆర్టీసీ బస్సుల్లో టిక్కెట్లన్నీ బుకింగ్ అయ్యాయి. దూర ప్రాంత రెగ్యులర్ రైళ్లలో రెండు నెలల క్రితమే రిజర్వేషన్లు పూర్తవడంతో పాటు అదనపు ఛార్జీలతో నడిపే ప్రత్యేక రైళ్లలో సీట్లు నిండిపోయాయి. వీటిలో చాలా రైళ్లలో వెయిటింగ్ లిస్ట్ పరిమితి కూడా దాటిపోయింది. బెర్తు, సీటు దొరక్కపోయినా.. నిల్చొనైనా వెళ్దామనుకున్నా

మిగతా.. 10లో



## ప్రజలకు ప్రముఖుల సంక్రాంతి శుభాకాంక్షలు

- గవర్నర్, సిఎంల శుభాకాక్షలు

**హైదరాబాద్,జనవరి13 (వెలుతురు):** సంక్రాంతి సందర్భంగా ప్రజలకు ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు. గవర్నర్ తమిళి సై తెలంగాణ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆనందంగా ఉండాలని ప్రార్థిస్తున్నానన్నారు. ఈ సంక్రాంతి అందరికీ స్పెషల్ అని పేర్కొన్నారు. ఈ ఏడాది అయోధ్య రామ మందిరం ప్రారంభం కాబట్టి అందరికీ ప్రత్యేకమేనన్నారు. రామ్ మందిర్ పాటను తెలుగు, హిందీ భాషల్లో విడుదల చేస్తున్నామన్నారు. సంక్రాంతి పండుగ వేడుకల కోసం ఢిల్లీ వెళ్తున్నామని అన్నారు. ఢిల్లీ పర్యటన రాజకీయ పర్యటన కాదని గవర్నర్ తమిళిసై పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. పాత నిర్బంధపు చీకట్లను రూపుమాపే కొత్త కాంతులు ఇంటింటా వెల్లివిరియాలని ఆశాభావం వ్యక్తం చేశారు. సూర్యుడి కొత్త ప్రయాణం కొత్త మార్పుకు నాంది పలకాలని, రాష్ట్రమంతటా సంక్షేమంతో పాటు అభివృద్ధి వెలుగులు విరజిమ్మాలన్నారు. భోగ భాగ్యాలను అందించే భోగి.. కొత్త కాంతులు తెచ్చే సంక్రాంతి.. కనుమ పండుగలు.. అందరూ ఆనందంగా జరుపుకోవాలని మనసారా ఆకాంక్షించారు. తెలంగాణలో మొదలైన ప్రజా పాలనలో స్వేచ్ఛా సౌభాగ్యాలతో ప్రజలు సంతోషంగా

మిగతా.. 10లో



## అయోధ్యలో భద్రత కట్టుదిట్టం

- డ్రోన్లు, 10 వేల సీసీ కెమెరాలు ఏర్పాటు

**అయోధ్య,జనవరి13(వెలుతురు):** అయోధ్యలో జనవరి 22న జరగనున్న శ్రీరాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠ వేడుకను ఘనంగా నిర్వహించేందుకు ఆలయ ట్రస్ట్ అధికారులు ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ కార్యక్రమానికి దేశంలో వివిధ

మిగతా.. 10లో

## నేడు భారత్ న్యాయయాత్ర ప్రారంభం

- యాత్రలో పాల్గొననున్న సీఎం రేవంత్‌రెడ్డి




**హైదరాబాద్,జనవరి13(వెలుతురు):** సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీ పర్యటనలో బిజీబిజీగా ఉన్నారు.నేటి నుంచి మణిపూర్‌లో ప్రారంభం కానున్న భారత్ న్యాయయాత్రలో పాల్గొని, అదే రోజున దావోస్ వెళ్లనున్నారు.దీంతో భర్తీ కావాల్సిన కౌన్సిల్ సభ్యుల ఎంపిక విషయంలో అధిష్ఠానంతో చర్చించి తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. అదేవిధంగా నామినేటెడ్ పదవుల విషయంలో కూడా కాంగ్రెస్ పెద్దలతో చర్చించి ఓ నిర్ణయం తీసుకోవాల్సి ఉండడంతో నిన్న మధ్యాహ్నం సీఎం హుటాహుటిన ఢిల్లీ వెళ్లారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో పాటు, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, పార్టీ సంస్థాగత ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో సమావేశమై రాష్ట్రంలో తాజా రాజకీయ పరిస్థితులను వివరించే అవకాశం ఉంది. అదేవిధంగా భర్తీ చేసేందుకు సిద్ధంగా ఉన్న రెండు గవర్నర్ కోటా ఎమ్మెల్సీలకు అభ్యర్థులను ఎంపిక చేయాల్సి ఉంది. మరొకవైపు ఎమ్మెల్యే కోటా కింద రెండు ఎమ్మెల్సీ పదవుల భర్తీ కోసం నోటిఫికేషన్ విడుదలైనందున ఈ నెల 18వ తేదీలోపు నామినేషన్ వేయాల్సి ఉండడంతో అభ్యర్థుల ఎంపిక విషయంలో తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. ఈ నాలుగు ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపికపై ఒక నిర్ణయానికి రావాల్సి ఉంది. అయితే ఎవరిని అభ్యర్థులుగా ఎంపిక చేస్తే పార్టీకి ఏ మాత్రం ప్రయోజనం చేకూరుతుంది, త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికలకు ఎలాంటి ప్రయోజనం చేకూరుతుందో కాంగ్రెస్ పెద్దలకు సీఎం రేవంత్ రెడ్డి వివరించనున్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపిక,

మిగతా.. 10లో



## మొండితనంతో దేన్నీ సాధించలేం

### సామరస్యపూర్వంగా సమస్యను పరిష్కరించుకోండి

### అధికారిణిలకు సుప్రీం కోర్టు సూచన

### రోహిణి సింధూరి, రూపల కేసులో కీలక వ్యాఖ్యలు

**హైదరాబాద్,జనవరి13(వెలుతురు):** ఇద్దరూ ఉన్నతమైన ఉద్యోగాలు చేస్తున్నారు. మున్ముందు ప్రభావంతమైన భవిష్యత్ ఉంది. సామరస్యపూర్వంగా సమస్యను పరిష్కరించుకోండి. మొండితనంతో దేన్నీ సాధించలేం. పరిస్థితిని అర్థం చేసుకుని మీ వివాదానికి నెలలో ముగింపు పలకండి" అని IAS రోహిణి సింధూరి, IPS డి.రూపలకు

మిగతా.. 10లో

## రాష్ట్ర పాలన ఢిల్లీ నుంచే..

- ఒకే నెలలో ఆరు సార్లు డిల్లీకి సీఎం
- లక్షల్లో రేషన్ కార్డులను తొలగించాలనే ప్రయత్నాలు
- గత కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై విచారణ చేయిస్తాం
- బీజేపీ మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్

**హైదరాబాద్,జనవరి13(వెలుతురు):** ఒకే నెలలో సీఎం రేవంత్ రెడ్డి ఆరు సార్లు డిల్లీకి వెళ్ళారు..




రాష్ట్ర పాలన మొత్తం డిల్లీ నుంచే కొనసాగుతోందని బీజేపీ మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. గత కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై విచారణ చేయిస్తామని కేసీఆర్ అసెంబ్లీ సాక్షిగా చెప్పారని గుర్తు చేశారు. జలయజ్ఞం, ఇందిరమ్మ ఇండ్ల

మిగతా.. 10లో

## సార్వత్రిక ఎన్నికలపైనే నజర్..!

- ఇతర రాష్ట్రాల్లో పార్టీ పట్టుపై సమాలోచనలు




**హైదరాబాద్,జనవరి13(వెలుతురు):** అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమిపాలైన తర్వాత భారత రాష్ట్ర సమితి రకరకాలుగా ఓటమిపై విశ్లేషణ చేసుకుంటుంది. కార్యకర్తలనుంచి అభిప్రాయాలను తీసుకుని.. వాటికి అనుకూలంగా భవిష్యత్తు కార్యాచరణ రూపొందించుకోవాలని భావిస్తోంది. రకరకాలుగా స్థానిక నేతలు కార్యకర్తలు ఓటమికి గల కారణాలను అధిష్టానం ముందు ఉంచుతున్నారు. వరుసగా జరుగుతున్న పార్లమెంటు సమీక్ష సమావేశాల్లో ఒకరకంగా అధిష్టానాన్ని కార్యకర్తలు నిలదీస్తున్నట్లు కనిపిస్తోంది. అందులో ప్రధానంగా తెలంగాణ రాష్ట్ర సమితి నుంచి పార్టీ పేరును భారత రాష్ట్ర సమితిగా మార్చడం కూడా ఇబ్బంది కలిగించిందని చెప్పుకొచ్చారు కార్యకర్తలు. ప్రజలు తెలంగాణ పదాన్ని తొలగించడం అంగీకరించలేకపోయారని అంటున్నారు. అంతేకాదు తెలంగాణ ఉద్యమ పార్టీ ఇతర రాష్ట్రాల్లో విస్తరించేందుకు చేసిన ప్రయత్నాలు సొంత రాష్ట్రంలో పార్టీని నిర్లక్ష్యం చేసిందని కొంతమంది కార్యకర్తలు నిర్మొహమాటంగా అధినాయకత్వం ముందే తమ బాధను వెళ్ళబోసుకున్నారట. ఈ నేపథ్యంలో తెలంగాణలోని 17 పార్లమెంటు

మిగతా.. 10లో

## అందుబాటులో లేని కాళేశ్వరం

- అందుకే ఎస్సారెస్పీకి నీళ్లివ్వలేం
- అధికారులతో సమీక్షలో మంత్రి ఉత్తమ్

**హైదరాబాద్,జనవరి13(వెలుతురు):** కాళేశ్వరం అందుబాటులో లేకపోవడంతో ఎస్సారెస్పీ స్టేజ్ 2 నీళ్లు ఇవ్వలేకపోతున్నామని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. రాష్ట్ర నీటి పారుదల ప్రాజెక్టులు, నీటి విడుదల అంశాలపై జలసౌధలో



మిగతా.. 10లో




**తుళ్ళ వసంత నర్సింహా గౌడ్** - తుర్కయంజాల్ మున్సిపాలిటి, బిజెపి అధ్యక్షులు

రంగారెడ్డి జిల్లా బిజెపి మహిళ మోర్చ ఉప అధ్యక్షురాలు

# సంపాదకీయం..

## ఊరంతా సంక్రాంతి...

సంక్రాంతితో పల్లెల్లో జనాల రాకతో కళకళలాడుతున్నాయి. ఎపిలోని పల్లెల్లో ఆడపడుచుల రాకతో పల్లెల్లో సందడి వాతావరణం నెలకొంది. ఈ క్రమంలో ఇంకా కొందరు తమ స్వస్థలాలకు వెడుతూనే ఉన్నారు. జిల్లాల్లో సంక్రాంతి పండుగ సందడి మొదలైంది. ఊరూరా ఆకట్టుకునే ముగ్గులు...గ్రామాల్లో గంగిరెద్దుల సందడి...పిండివంటల వాసనలు పల్లెల్లో ప్రకృతి అందాలు మత్తెక్కించేలా ఉన్నాయి. పండుగకు తోడుగా వరుస సెలవులు రావడంతో ప్రజలంతా తమ స్వస్థలాలకు బయలుదేరారు. పండగవేళ సొంతూరులో ఉండాలన్న ఆనందంలో ప్రజలంతా బయలుదేరడంతో నగరాలు ఖాళీ అవుతున్నాయి. ఇప్పటికే విద్యాసంస్థలకు సెలవులు ఇచ్చారు. దాదాపుగా అందరు సెలవుల్లో ఉన్నట్లుగానే ఉన్నారు. భోగి,. సంక్రాంతి,కనుమ రోజులు వరుసగా సెలవులు రావడంతో ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులకు మూడు రోజులు వరుసగా సెలవులు కలిసి వస్తున్నాయి. సంక్రాంతి పండుగకు ఇంటికి వెళ్లి వచ్చేందుకు సెలవులు అనువుగా ఉండడంతో.. అంతా ఊరి బాట పట్టారు.. గతానికి భిన్నంగా ఉభయతెలుగు రాష్ట్రాల్లో ఆర్టీసీ ఎలాంటి అదనపు ఛార్జీలు వసూలు చేయకుండా సర్వీసులు నడుపుతోంది. తెలంగాణలో మహిళలకు ఉచిత ప్రయాణం కలిసి వస్తోంది. అయితే ప్రైవేట్ ట్రావెల్స్ వాళ్లు ఛార్జీల పేరుతో దోపిడీకి పాల్పడడం మాత్రం ఆగలేదు. ఇదే అదనుగా అదనపు ఛార్జీలు వసూలు చేస్తున్నారు. ఇకపోతే ప్రైవేట్ విమానాల ఛార్జీలు కూడా ఆకాశాన్నంటాయి. హైదరాబాద్ నుంచి రాజమండ్రి, విజయవాడ, విశాఖ పట్టణం వెళ్లాలనుకున్న వారికి చుక్కలు చూపిస్తున్నారు. భోగి, మకర, కనుమ సంక్రాంతి పండుగల సందర్భంగా కళాశాలలు, పాఠశాలలకు ప్రభుత్వం ఐదు రోజుల పాటు సెలవులు ప్రకటించింది. , ఆది,సోమవారాలు పండగ కావడంతో సెలవులు పోయాయాన్న బాధలో ఉద్యోగులు ఉన్నారు. హైదరాబాద్‌లో ఉద్యోగ రీత్యా స్థిర నివాసం ఉంటున్న వారు, ఉన్నత విద్య అభ్యసించేందుకు హైదరాబాద్ లో ఉంటున్న యువతీ యువకులు పండుగల సందర్భంగా తమ స్వస్థలాలకు చేరుకుంటున్నారు. ఈ సందర్భం గా హైదరాబాద్‌లో బస్ స్టేషన్లు, రైల్వేస్టేషన్లు ప్రయాణికులతో కిక్కిరిసి పోయాయి. పండుగకు పది రోజుల ముందుగానే రిజర్వేషన్లు చేసుకున్నారు. బస్సుల్లో సీట్లు దొరకక ప్రైవేట్ ట్రావెల్స్‌ను ఆశ్రయిస్తుండగా.. ఇదే అదనుగా భావించి ప్రైవేట్ ట్రావెల్స్ వారు ఇష్టానుసారంగా టికెట్ రేట్లు పెంచి ప్రయాణికుల నుంచి డబ్బులు దండుకుంటున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. హైదరాబాద్‌తో పాటు గుంటూరు, కాకినాడ, నెల్లూరు,విశాఖ,శ్రీకాకుళం తదితర ప్రాంతాలకు ప్రత్యేక సర్వీసులు నడుపుతున్నారు. డిపోల పరిధిలో ఆయా గ్రామాలకు ప్రయాణికులను తరలించేందుకు బస్సులను సిద్ధంగా ఉంచామని.. ప్రయాణికుల రద్దీని బట్టి అప్పటికప్పుడు బస్సు సమకూరుస్తామని ఆర్టీసీ అధికారులు తెలిపారు. ప్రజల ఆదుర్దాను ప్రైవేటు ట్రావెల్స్‌వారు తమకు అనుకూలంగా మార్చుకొని భారీ ఎత్తున దోపిడీ చేస్తున్నారు. కొన్ని రూట్లలో టిక్కెట్ కంటే మూడు రెట్లు ధరలు పెంచేశారు. నలుగురు సభ్యులు ఉన్న కుటుంబం పండుగకు వూరు వెళ్లి రావాలంటే ఖర్చు తడిసి మోపెడవుతోంది. విశాఖపట్నం లాంటి సుదూర ప్రాంతాలకు వెళ్లాంటే రాను పోను బస్సుల్లో రూ.15వేల వరకు వదిలించుకోవాల్సిందే. చాలీచాలని వేతనాలతో నగరంలో బతికే చాలా కుటుంబాలు ఈ టిక్కెట్ల ధరలు భరించలేక అసలు సంక్రాంతికి ఊరెళ్లడం మానుకు నే పరిస్థితి నెలకొంది. అటు రాయలసీమ జిల్లాలకు వెళ్లాలన్నా ఇదే తీరు. అడ్డగోలుగా భారీ ఎత్తున ధరలు పెంచినా సరే నియంత్రించే వారు లేకపోవడంతో ప్రైవేటు ట్రావెల్స్ ఆగడాలకు అడ్డు లేకుండా పోయిందని ప్రయాణికులు వాపోతున్నారు. మూడు నాలుగురోజుల నుంచే తమ దందా యథేచ్ఛగా కొనసాగిస్తున్నారు. ఆర్టీసీ కూడా
ప్రత్యేక బస్సులు వేసినా సరిపోని పరిస్థితి ఏర్పడింది. దీంతో పలు ప్రైవేటు ట్రావెల్స్ అడ్డగోలుగా ధరలు పెంచడం సామాన్య ప్రయాణికులకు పెనుభారంగా మారింది. చాలామంది ట్రావెల్స్ నిర్వాహకులు సీట్లను బ్లాక్ చేసి మూడింతలు, నాలుగింతల ధరలకు విక్రయిస్తున్నారు. ఆన్‌లైన్‌లో బస్సుల టిక్కెట్లు విక్రయించే పోర్టల్లకు ఎలాంటి నియంత్రణ ఉండటం లేదు. అప్పటికప్పుడు ఇవి అడ్డగోలుగా ధరలు పెంచి విక్రయిస్తున్నాయి. వారాంతం కోసం ముందే పెద్దఎత్తున టిక్కెట్ల ధరలు పెంచి సీట్లను విక్రయించడానికి పక్కా ప్రణాళిక రూపకల్పన జరిగిపోయింది. బహిరంగంగా దోపిడీ చేస్తున్నా సరే.. సంబంధిత అధికారులకు చీమ కుట్టినట్లైనా లేకపోవడం గమనార్హం. భారీ ఎత్తున ధరలు పెంచినా సరే నియంత్రించే వారు లేకపోవడంతో ప్రైవేటు ట్రావెల్స్ ఆగడాలకు అడ్డు లేకుండా పోయిందని ప్రయాణికులు వాపోతున్నారు. ప్రైవేటు ట్రావెల్స్‌కు బాగా కలిసొచ్చినట్లైంది. జిల్లాల్లోని ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులంతా గురువారమే స్వగ్రామాలు, ప్రాంతాలకు బయలు దేరారు. దీంతో ప్రధాన రాహదారులపై వాహనాల రద్దీ పెరిగింది. ఆర్టీసీ బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు ప్రయాణికులతో కిక్కిరిసి పోయాయి. మసంక్రాతి పండుగ సందర్భంగా ప్రజలను వివిధ ప్రాంతాలకు తరలించేందుకు ఆర్టీసీ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆర్టీసీ అధికారులు డిపోల వారీగా అదనపు బస్సులను ఏర్పాటు చేశారు. జిల్లాలకు చెందిన బస్సులు హైదరాబాద్ నుంచి ఆంధ్రాప్రాంతానికి కూడా నడుపుతున్నారు. కాకినాడ, కడప, అనంతపురం, విశాఖపట్నం, రాజమండ్రి, విజయవాడ, రాజోలు ప్రాంతాలకు నడుపుతున్నారు. హైదరాబాద్‌తో పాటు ఆంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో చదువుకునే విద్యార్థులకు ఈ బస్సుల్లో తమ స్వస్థలాలకు వచ్చేందుకు వీలుగా ఉండనున్నాయి. రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌తో పాటు వరంగల్, కరీంనగర్, నిజామాబాద్‌తో పాటు పల్లెలకు కూడా రద్దీని బట్టి అప్పటి కప్పుడు ఆర్టీసీ అధికారులు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసారు. గత సంక్రాంతి పండగకు ఆర్టీసీకి గణనీయంగా ఆదాయం సమకూరింది.

# మోడీకి గెలుపు శాశ్వతం కాదు

నరేంద్ర మోడీ 2014లో ప్రధాని అయినప్పటి నుంచి, ప్రధానంగా 2019లో రెండోసారి గెలిచినప్పటి నుంచి, భారత ప్రజాస్వామ్య వ్యవస్థపైన ఒత్తిడి ఎక్కువైంది. మోడీ ప్రభుత్వం ఎన్నికల పర్యవేక్షణ వ్యవస్థను బలహీనపరిచింది. తనకు అనుకూలంగా తీర్పులు ఇచ్చే విధం గా న్యాయమూర్తులను సుముఖం చేసుకున్నది. చట్టాన్ని అమలు చేసే సంస్థలను ప్రత్యర్థులపైన ప్రయోగించడం నేర్చుకొని భారత మీడియా వ్యవస్థపైన అదుపు సాధించింది. గత సంవత్సర కాలంలోనే ప్రధాని పైన ఏదో సరదాగా జోక్ చేసినందుకు ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీకి రెండేళ్ళ జైలు శిక్ష విధించి, పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయించింది. కుయుక్తులలో నిష్ణాతుడైన బడా పారిశ్రామికవేత్త అదానీ చేత అంతవరకూ స్వతంత్రంగా వ్యవహరిస్తున్న ఎన్‌డిటివి ఛానల్‌ని కొనుగోలు చేయించింది. ప్రభుత్వాన్ని విమర్శించే పోస్టింగులను సోషల్ మీడియా నుంచి తొలగించేందుకు నిఘా సంఘాన్ని నియమించింది. ఢిల్లీ, ముంబైలో బిబిసి కార్యాలయాలపై చట్టాలను అమలు చేసే సంస్థల చేత దాడులు చేయించింది.
మోడీని విమర్శిస్తూ డాక్యుమెంటరీ నిర్మించి ప్రదర్శించినందుకు బిబిసిపైన కక్ష తీసుకోవడానికే దాడులు జరిపింది. వీటన్నింటికీ అధికారంలో ఉండడం వల్ల మోడీ శక్తి పెరిగింది. ఎన్నికలలో విజయాలను ప్రత్యర్థుల నోళ్ళు మూయించేందుకు వినియోగించుకోవడంలో భారతీయ జనతా పార్టీ ప్రావీణ్యం సంపాదించి, 2024 లో జరగబోయే పార్లమెంట్ ఎన్నికలలో కూడా గెలుపు ప్రతిపక్షాలకు అసాధ్యమయ్యే విధంగా పావులు కదిపుతోంది. అయితే భారత ప్రజాస్వామ్యానికి ప్రాణభిక్ష పెట్టే ఓటు ఏమి చేస్తుందోనని ప్రజలు నేడు ఎదురు చూస్తున్నారు. గుజరాత్‌లో 2002లో ముస్లింలపైన జరిగిన దాడులను ప్రోత్సహించారన్న అభిప్రాయంతో నరేంద్ర మోడీ అమెరికాలో అడుగు పెట్టడాన్ని 2005లో నిషేధించారు. కానీ ఇప్పుడాయన అమెరికాలో అత్యంత విలువైన అతిథి. భారత ప్రజాస్వామ్యంలో ప్రస్తుతం నెలకొన్న సంక్షోభాన్ని అర్థం చేసుకోవాలంటే బిజెపి, ఆర్ఎస్ఎస్ గురించి తెలుసుకోవాలి. ఒకప్పుడు గాంధీ నాయకత్వంలో దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా కుదురుకున్న రాజకీయ పార్టీ బిజెపి,
దాని వెనుక దన్నుగా సిద్ధాంత బలం కలిగిన ఆర్ఎస్ఎస్ ఉంది. కాంగ్రెస్ ఉదారవాద లౌకిక వ్యవస్థను కోరుకుంటే ఆర్ఎస్ఎస్ హిందూ మతవాదాన్ని అనుసరించే భారత దేశాన్ని అపేక్షిస్తున్నది. హిందువుల కోసం, హిందువులు పాలించే హిందూ రాష్ట్ర కావాలనేది ఆర్ఎస్ఎస్ అభిప్రాయం. ప్రధాని అయిన తర్వాత మోడీకి మౌలికమైన సవాల్ కట్టెదుట నిలిచింది. మధ్యే మార్గంగా ప్రభుత్వం వ్యవహరించే విధంగా పరిమితులు ఉన్నప్పుడు తన హిందూత్వ అజెండాను ఎట్లా అమలు చేయాలన్నదే ప్రశ్న. ఆ పరిమితులను తొలగించడం ఒక్కటే మార్గం. అయితే ఆయన ఎంచుకున్న వ్యూహం భారత ప్రజాస్వామ్య హృదయాన్ని గాయపరుస్తుంది. భారత లౌకిక వాదాన్నీ, ప్రజాస్వామ్యాన్ని మోడీ కాలరాశారు. మోడీ ఇండియాలో ఏమి చేశారో అర్థం చేసుకోవాలంటే రెండు అజెండాలను కలిపి అమలు జరిపితే ఏమి అవుతుందో ఊహిస్తే చాలు. వాటిలో మొదటి అజెండా ప్రధాన మంత్రిగా హిందూత్వ సిద్ధాంతాన్ని ప్రచారం చేసి హిందువుల సమాజాన్నీ, ఓటర్లనూ విభజించడం. రెండవది న్యాయవ్యవస్థ, పర్యవేక్షక సంస్థలు, స్వేచ్ఛాయుతమైన మీడియా, ప్రతిపక్షాలను బలహీనపరిచే విధంగా తన చేతుల్లో సర్వశక్తులనూ కేంద్రీకృతం చేసుకోవడం. ఈ రెండింటిలో ఒక అజెండా మరో అజెండాకు శక్తి ప్రసాదిస్తుంది. హిందువులలో ఎంత మంది తన హిందూత్వ వాదాన్ని ఆమోదిస్తారో మోడీ ప్రాబల్యం అంతగా పెరుగుతుంది. ఫలితంగా న్యాయమూర్తులపైనా, ఉన్నతాధికారులపైనా, విలేఖరులపైన యథేచ్ఛగా దాడులు కొనసాగడానికి అవసరమైన శక్తిసామర్థ్యాలు సమకూరుతాయి. ప్రభుత్వాధికారాలనూ, మీడియాను తన గుప్పెటలో ఎంత గట్టిగా బంధిస్తే అంత తేలికగా హిందూత్వ వాదనను ప్రచారం చేయవచ్చు. ఈ అజెండాల అమలు ఫలితంగా ప్రభుత్వాలు మధ్యస్థంగా వ్యవహరించాలనే నియమం నీరుగారిపోతుంది. అధికార పార్టీకి అనుకూలమైన వ్యవస్థలో ఎన్నికలు జరుగుతూ ఉంటాయి. దీనితో అధికార పార్టీ గెలుస్తూ ప్రతిపక్షం నిర్వీర్యం అవుతూ వస్తుంది. మోడీ ఎదుగుదలకు ముందు బిజెపి ఎన్నికల విజయాలు పరిమితమైనవి.



సమాజంలో సంపన్నులూ, కాషాయ పార్టీ ఆర్థిక విధానాలనూ, సామాజిక ధోరణులనూ సమర్థించేవారు మాత్రమే బిజెపికి ఓటు చేసేవారు.
విద్యా సంస్థలలోనూ, ప్రభుత్వ ఉద్యోగాలలోనూ రిజర్వేషన్లు అమలు చేసి చారిత్రకంగా పీడనకు గురైన వర్గాల సంక్షేమం కోసం కొనసాగుతున్న ప్రయత్నాలను సహించని అగ్రవర్ణాల వారిలో కొందరు బిజెపి సమర్థకులలో ఉన్నారు. కుల వ్యవస్థను రూపుమాపడానికి జరిగే ప్రయత్నాలనూ, రిజర్వేషన్లనూ బిజెపి వ్యతిరేకిస్తుంది. మోడీ హయాంలో బిజెపి పేద, నిమ్న వర్గాల హిందువులలో కొంతవరకూ వేళ్ళూనింది. కానీ దాని అసలు పునాది అయిన అగ్రవర్ణాలను వదులుకోలేదు. 2019 నాటికి పేద హిందువులు కూడా సంపన్న హిందువులతో పాటు బిజెపికి ఓటు వేయడానికి సిద్ధంగా ఉన్నారు. మోడీ అధికారంలోకి వచ్చిన అనంతరం హిందూత్వ భావజాలాన్ని వ్యాప్తి చేయడంలో సాధించిన విజయం కీలకమైనది. ఇవి కాక ఇతర విషయాలు కూడా ముఖ్యమైనవి ఉన్నాయి. మోడీ, రాష్ట్ర స్థాయి బిజెపి నాయకులు హిందూత్వ సిద్ధాంతాన్ని తమ ఉపన్యాసాలలో పదేపదే ఉటంకిస్తున్నారు. ముస్లింల హక్కులకు కావాలనే భంగం కలిగిస్తున్నారు. పొరుగున ఉన్న ముస్లింలు ఏమి చేస్తారోనన్న ఆందోళన హిందువులలో పెరిగే విధంగా మాట్లాడటం, చేయడం బిజెపి నాయకుల వ్యూహం. ఇంత వరకూ బిజెపి సాధించిన విజయాలు భావజాలానికి సంబంధించినవే.
పౌరసత్వ సవరణ చట్టం, కశ్మీర్ ప్రత్యేక ప్రతిపత్తిని తొలగించే చట్టం, పాఠ్యాంశాలలో భారత చరిత్రలో ముస్లింల పాత్రను తగ్గించడం లేదా ఎత్తివేయడం లాంటివి అన్నీ బిజెపి సైద్ధాంతిక పోకడలకు నిదర్శనాలు. జమ్మూ-కశ్మీర్ ఒక్కటే ముస్లింలు మెజారిటీ ఉన్న రాష్ట్రం. పాకిస్తాన్‌తో వివాదం ఉన్న రాష్ట్రం కూడా అదే. 2019లో మోడీ రద్దు చేసే వరకూ జమ్మూ-కశ్మీర్‌కి ప్రత్యేక ప్రతిపత్తి ఉండేది. వాస్తవానికి హిందువులలో విభేదాల పరిష్కారం చేయడం కంటే కూడా ప్రధానమైనది ముస్లింలతో హిందువులకు ఉన్న విభేదాలనే విషయాన్ని ప్రచారం చేయడంలో బిజెపి రాజ్యశక్తిని వినియోగించింది. ఇటువంటి ప్రచారానికి లవ్ జిహాద్ ఒక ఉదాహరణ. హిందువుల అమ్మాయిలను ప్రేమ పేరుతో వంచించి, పెళ్ళి చేసుకొని వారిని ఇస్లాంలోకి మార్చడం ద్వారా దేశంలో మెజారిటీగా ఉన్న హిందువులను మైనారిటీలుగా మార్చాలనే కుట్ర లవ్ జిహాద్ అని ప్రచారం. ఈ కారణంగా కొందరు ముస్లిం యువకులను అరెస్టు చేశారు.
ఇదే ఇతివృత్తంతో వచ్చిన కేరళ స్టోరీ సినిమాను హిందూత్వవాదులూ, బిజెపి ప్రభుత్వాలూ ప్రోత్సహించాయి. ముస్లిం వ్యతిరేకతను ప్రచారం చేయడం వల్ల ప్రజల వైఖరిలో మార్పు వచ్చినట్టు అధ్యయనాలు తెలుపుతున్నాయి. మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత ముస్లింలను లాగికొట్టి చంపే ఘటనల సంఖ్య పెరిగిందని వర్షణే తయారు చేసిన 2022 పరిశోధనాపత్రం స్పష్టం చేసింది. తమ పైన రాజ్యం చర్య తీసుకోదనే భరోసా నిందితులకు ఉన్నప్పుడే ముస్లింలను కొట్టి చంపడం సాధ్యం అవుతుంది అని వర్షణే అంటారు. భారత ప్రజాస్వామ్యం సంక్షోభంలో పడటం ఇదే మొదటిసారి కాదు. అంతర్యుద్ధం పోకడలు స్పష్టంగా కనిపిస్తున్న దశలో మోడీలాగానే ప్రజలలో ప్రాబల్యం కలిగిన కాంగ్రెస్ ప్రధాని ఇందిరాగాంధీ ఆత్యయిక పరిస్థితి (ఎమర్జెన్సీ)ని 1975 జూన్ లో ప్రకటించారు. అన్ని ప్రాథమిక హక్కులనూ, స్వేచ్ఛలనూ హరించారు. దాదాపు రెండేళ్ళ పాటు భారత నియంతత్వ పాలనలో మగ్గింది. ఆర్ఎస్ఎస్ నాయకులతో సహా ఇందిరా గాంధీ రాజకీయ ప్రత్యర్థులను అరెస్టు చేసి జైల్లో కుక్కించారు. మార్చి 1977లో అత్యయిక పరిస్థితిని అకస్మాత్తుగా ఎత్తివేశారు. ఇందిరాగాంధీ ఎన్నికలు ప్రకటించారు. కాంగ్రెస్ ఓడిపోయింది. ఐచ్ఛికంగానే ఇందిర అధికారం నుంచి తప్పుకున్నారు. తర్వాత జరిగిన ఎన్నికలలో ఘన విజయం సాధించి మళ్ళీ అధికారంలోకి వచ్చారు. అప్పటి నుంచి కాంగ్రెస్ ఆధిక్యం గల వ్యవస్థ పోయి ఆరోగ్యకరమైన బహు పార్టీల వ్యవస్థ అమలులోకి వచ్చింది. మోడీ కూడా అంతే ఆకస్మికంగా, అంతే ఆశ్చర్యకరంగా అధికారం కోల్పోవచ్చు. తక్షణ సమస్యలకు స్పందిస్తూ ఆత్యయిక పరిస్థితిని ఇందిరా గాంధీ విధించారు. ఇందుకు భిన్నంగా మోడీ అనేక సంవత్సరాలుగా వ్యవస్థలను భ్రష్టుపట్టించి ఒక పద్ధతి ప్రకారం అప్రకటిత నియంతత్వాన్ని ప్రవేశపెట్టారు. అయితే ప్రస్తుత పరిస్థితిని ఎమర్జెన్సీ పరిస్థితితో పోల్చడం సరైనదో కాదో చెప్పలేము కానీ భారత ప్రజాస్వామ్యం ఇంకా చచ్చిపోలేదనే విషయాన్ని గుర్తుపెట్టుకోవాలి.
ఎందుకంటే 2024లో సార్వత్రిక ఎన్నికలు జరగనున్నాయి. అమెరికాలో ట్రంప్ లాగా, బ్రెజిల్‌లో జాయిర్ బోల్సోనారో లాగానే మోడీ కూడా పరాజయం పొందవచ్చు. బిజెపిని ఓడించవచ్చని ఇటీవల పశ్చిమ బెంగాల్‌లో, కర్ణాటకలో ప్రజలు నిరూపించారు. భారత సమాఖ్య వ్యవస్థలో రాష్ట్ర ప్రభుత్వాలకు బలం ఉంటుంది. జాతీయ స్థాయిలో సైతం ప్రజలకు సందేశం పంపించగల శక్తి ప్రతిపక్షాలకు లేకపోలేదు.



## భోగిమంటల ప్రత్యేకతే వేరు

### భోగిభాగ్యాల కోసం ప్రత్యేక పూజలు

మన సంస్కృతిలో ప్రతి పండుగ సారాంశం ఇతరుల మేలు కోరడమే. పంటలు ఇళ్లకు చేరే కాలంలో వచ్చే సంక్రాంతి కూడా అలాంటిదే. రైతులు తమ పొలంలో పని చేసిన కూలీలకు, అవసరార్థులకు తోచినంత ధాన్యం ఆత్మీయంగా దానం చేస్తారు. ఈ సయయంలోనే ఊరూరా తిరిగే హరిదాసులు, గంగిరెద్దులవాళ్లు, బుడబుక్కలవాళ్లకూ ఎంతో కొంత సమర్పించుకుంటారు. సంక్రాంతి సంబరం నాలుగు రోజుల పాటు కొనసాగుతుంది. తొలిరోజు భోగి, రెండో రోజు మకర సంక్రాంతి, మూడో రోజు కనుమ, నాలుగో రోజు ముక్కనుమగా జరుపుకుంటారు. మొదటి రోజున భోగి. శ్రీ రంగనాథుడు గోదాదేవిని వివాహం చేసుకుని భోగభాగ్యాలు ప్రసాదించినందున 'భోగి' ఏర్పడిందనేది ప్రసిద్ధం. భోగి నాడు తెల్లవారుజామునే భోగిపిడకలతో మంటలు వేసి.. ఇంట్లోని పనికిరాని సామాన్లు ఆ మంటలో వేస్తారు. పాత పీడలు తొలగిపోయి నూతనత్వానికి స్వాగతం పలకడం ఇందులోని అంతరార్థం. అదేరోజు సాయంత్రం పిల్లలకు భోగిపండ్లు పోస్తారు. విష్ణుమూర్తికి ప్రీతికరమైన రేగుపళ్లను తలపై నుంచి పోయడం ద్వారా చిన్నారులకు శ్రీమన్నారాయణుడి అనుగ్రహం లభిస్తుందని విశ్వసిస్తారు. వ్యవసాయంతో ముడిపడిన నాలుగు రోజుల పండుగ సంక్రాంతి. పాడిపంటలకు, మనుషులకు ఉన్న అనుబంధాన్ని తెలియజేస్తుంది. సంక్రాంతి పండుగ రైతన్నకు సంబంధించినదిగా గుర్తించాలి. పంటలు చేతికొచ్చిన వేళ.. ప్రతి పల్లె మురిసిపోతుంది. ఇళ్ల ముందు రంగవల్లులు, ఇంటి లోపల పిండివంటలు, ఆకాశంలో గాలిపటాలు, బసవన్నల ఆటలు, హరిదాసుల పాటలు.. సంక్రాంతి సంరంభం అంతాఇంతా కాదు. సత్యనిష్ట మానవ ధర్మంగా ఉండాలి. మానవులు తమ ధర్మం ఆచరించాలని ఆర్షవాక్కు. ఎలాంటి వాయిదాలకూ ఆస్కారం ఇవ్వకుండా దైవ, ధర్మకార్యాలు ఆచరించాలి. రెండో రోజు సంక్రాంతి. ప్రతి లోగిలి ధాన్యరాసులతో తులతూగాలని కోరుకునే పండుగ ఇది. కొన్ని ప్రాంతాల్లో గౌరీదేవిని పూజించి పసుపు, కుంకుమలు ముత్తైదువులకు ఇచ్చే సంప్రదాయం ఉంది. ఈ రోజున ప్రతి లోగిలి ముగ్గులతో కళకళలాడుతుంది. తమ ఇంట్లో పాడిపంటలు సమృద్ధిగా కొలువుదీరాలని కోరుతూ పాలు పొంగిస్తుంటారు. ఇంటి లోపల ప్రధాన ద్వారానికి ఎదుట ఆవు పిడకలు పేర్చి.. వాటిపై మట్టి పాత్రలో పాలు తీసుకుని ఉంచుతారు. పాలు పొంగిన తర్వాత.. ఆ పాలతో పాయసం చేసుకుని భగవంతు నికి నివేదన చేస్తారు. మూడో రోజైన కనుమ కర్షకుల పండుగ. పశువుల కొట్టాలను శుభ్రం చేస్తారు.

# భోగి అంటే ఏమిటి? ఈ భోగి పండుగ ఎలా వచ్చింది?
# భోగి మంట, భోగిపళ్ళ వెనుక దాగిన రహస్యాలు ఏమిటి?

పెద్ద పండుగగా జరుపుకునే మూడు రోజుల సంక్రాంతి పండుగలో మొదటి రోజును మనం భోగి పండుగగా జరుపుకుంటాం.

దక్షిణాయనంలో సూర్యుడు రోజు రోజుకి భూమికి దక్షిణం వైపుగా కొద్ది కొద్దిగా దూరమవుతూ దక్షిణ అర్ధగోళంలో భూమికి దూరం అవడం వలన భూమిపై బాగా చలి పెరుగుతుంది. ఈ చలి వాతావరణాన్ని తట్టుకునేందుకు ప్రజలు సెగ కోసం భగ భగ మండే చలి మంటలు వేసుకునేవారు, ఉత్తరాయణం ముందు రోజుకి చలి విపరీతంగా పెరగడం ఈ చలిని తట్టుకునేందుకు భగ భగ మండే మంటలు, దక్షిణాయనంలో ప్రజలు తాము పడిన కష్టాలను, బాధలను అగ్ని దేవుడికి ఆహుతి చేస్తూ రాబోయే ఉత్తరాయణంలో సుఖసంతోషాలను ఇమ్మని కోరుతూ వేసే మంటలు భోగి మంటలు అంటారని మన అందరికి తెలిసింది. మరైతే ఈ పండుగ రోజున భోగి మంటలు ఎందుకు వేస్తారో వాటి పురాణం మరియు "శాస్త్రీయ కారణాలు" తెలుసుకుందాం..

### "భుగ్" అనే సంస్కృత పదం నుండి భోగి అనే పదం వచ్చింది. భోగం అంటే సుఖం.

పూర్వం ఈ దినమే శ్రీ రంగనధాస్వామి లో గోదాదేవి లీనమై భొగాన్ని పొందిందని దీని సంకేతంగా భోగి పండగ ఆచరణలోకి వచ్చిందనేది మన పురాణ గాద.. శ్రీ మహా విష్ణువు వామన అవతారం లో బలి చక్రవర్తిని పాతాళం లోకి తొక్కిన పురాణ గాద మనందరికీ తెలిసిందే అయితే తరువాత బలి చక్రవర్తికి పాతాళ రాజుగా ఉండమని, ప్రతి సంక్రాంతికి ముందు రోజున పాతాళం నుండి భూలోకానికి వచ్చి ప్రజల్ని ఆశీర్వదించమని వరమివ్వడం జరిగిందట. బలిచక్రవర్తి రాకను ఆహ్వానించడానికి భోగి మంటలు వేస్తారని మన పురాణాలలో చెప్పబడింది. కృష్ణుడు ఇంద్రుడికి ఒక పాఠం నేర్పుతు గోవర్ధన పర్వతం ఎత్తిన పవిత్రమ్మైన రొజు ఇదే. శాపవశంగా పరమేశ్వరుని వాహన మయిన బసవన్నని భూమికి పంపించి ర్కెతుల పాలిట దైవాన్ని భూమికి దిగి వచ్చిన రొజు ఇదే అనేవి కూడా పురాణాల గాద.

సాదారణంగా అందరు చెప్పేది, ఇది చలి కాలం కనుక వెచ్చదనం కోసం మంటలు వేస్తారని. కానీ నిజానికి భోగి మంటలు వెచ్చదనం కోసం మాత్రమే కాదు, ఆరోగ్యం కోసం కూడా. ధనుర్మాసం నేలంతా ఇంటి ముందు పెట్టిన గొబ్బెమ్మలను పిడకలుగా చేస్తారు. వాటినే ఈ భోగి మంటలలో వాడుతారు. దేశీ ఆవు పేడ పిడకలని కాల్చడం వలన గాలి శుద్ధి అవుతుంది. సుక్ష్మక్రిములు నశిస్తాయి. ప్రాణవాయువు గాలిలోకి అధికంగా విడుదల అవుతుంది. దాని గాలి పీల్చడం ఆరోగ్యానికి మంచిది. చలికాలం లో అనేక వ్యాదులు వ్యాపిస్తాయి. ముఖ్యంగా శ్వాసకు సంబంధించిన అనేక రోగాలు పట్టి పిడిస్తాయి. వాటికి ఔషదంగా ఇది పని చేస్తుంది. భోగి మంటలు పెద్దవిగా రావడానికి అందులో రవి, మామిడి, మేడి మొదలైన ఔషద చెట్ల బెరడ్లు వేస్తారు. అవి కాలడానికి ఆవు నెయ్యని వేస్తారు. అగ్ని హొత్రంలో వేయబడిన ప్రతి 10 గ్రాముల దేశీ ఆవు నెయ్యి నుంచి 1 టన్ను ప్రాణవాయువు (ఆక్సిజన్) ను విడుదల చేస్తుంది. ఈ ఔషద మూలికలు ఆవు నెయ్యి, ఆవు పిడకలని కలిపి కాల్చడం వలన విడుదల అయ్యే గాలి అతి శక్తివంతమైంది. మన శరీరం లోని 72,000 నడులలోకి ప్రవేశించి శరీరాన్ని శుభ్ర పరుస్తుంది. ఒకరికి రోగం వస్తే దానికి తగిన ఔషదం ఇవ్వవచ్చు, అదే అందరికి వస్తే అందరికి ఔషదం సమకూర్చడం దాదాపు అసాధ్యం. అందులో కొందరు వైద్యం చెయించుకొలేని పేదలు కూడా ఉండవచ్చు. ఇదంతా ఆలోచించిన మన పెద్దలు అందరు కలిసి భోగి మంటల్లో పాల్గొనే



సంప్రదాయాన్ని తెచ్చారు. దాని నుండి వచ్చే గాలి అందరికి ఆరోగ్యాన్ని ఇస్తుంది. కులాలకు అతీతంగా అందరు ఒక చోట చేరడం ప్రజల మధ్యన దూరాలను తగ్గిస్తుంది, ఐక్యమత్యాని పెంచుతుంది. ఇది ఒకరకంగా అగ్ని దేవుడికి ఆరాధనా, మరో రకంగా గాలిని శుద్ధి చేస్తూ వాయుదేవునికి ఇచ్చే గౌరవం కూడా.

కాని మనం ఫాషన్, సృజనాత్మకత పేరుతో రబ్బరు టైర్లను పెట్రోలు పోసి తగల బెట్టి, దాని విష వాయువులను పిలుస్తూ, కాలుష్యాన్ని చేస్తూ మన ఆరోగ్యాన్ని తగలేసుకుంటున్నాం. పర్యావరణాన్ని నాశనం చేస్తునం. ఉన్న రోగాలే కాక కొత్త రోగాలని తెచ్చుకుంటున్నాం. ఇక భోగి మంటల్లో పనికిరాని వస్తువులని కాల్చండి అని వింటుంటాం. పనికి రాణి వస్తువులు అంటే ఇంట్లో ఉండే ప్లాస్టిక్ కవర్లు, వైర్లు లాంటివి కావు.


ఇక్కడ మనం చరిత్రకి సంబంధించిన ఒక విషయం గుర్తుకు తెచుకోవాలి. మన భారతదేశంలో ఉన్న జ్ఞాన సంపదను నాశనం చేస్తే కాని భారతదేశాని ఆక్రమించుకోలేమనుకున్న బ్రిటిషు దండుగులు, భోగి మంటల్లో పాత సామాన్లు తగల బెట్టాలనే నెపంతో అమాయక ప్రజలు ఎన్నో వందల సంవత్సరాలుగా వారసత్వంగా కాపాడుకుంటూ వస్తున్నఅతి ప్రాచిన తాళపత్ర గ్రంధాలను భోగి మంటల్లో వేసి కల్పించేసారు. నిజానికి భోగి మంటల్లో కచాల్సింది పాత వస్తువులని కాదు , మనలోని పనికి రాని అలవాట్లు, చెడు లక్షణాలు. అప్పుడే మనకున్న పీడ పోయి మానసిక ఆరోగ్యం, విజయాలు వస్తాయి.

తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి భోగి ఉత్సవాలు ఘనంగా

తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి భోగి ఉత్సవాలు ఘనంగా నిర్వహించుకుంటారు ప్రతి సంవత్సరానికి హైదరాబాదులో ఉండే ప్రతి ఒక్కరూ వాళ్ళ సొంత ఊర్లకు ప్రయాణమై మూడు రోజులు ఘనంగా సంక్రాంతి పండుగ నిర్వహించుకొని కోడిపందాలు ముగ్గుల పోటీలు కబడ్డీలో పతంగులు పోటీలు లాంటి ఎన్నో నిర్వహించి కుటుంబంతో సంతోషంగా గడిపేది సంక్రాంతి భోగినాడు గడపగడప పాలను పొంగియడం కోడిపందాలలో పాల్గొనడం పిల్ల పాపలు అందరూ ఉత్సాహంగా ఉదయమే భోగి మంటలు వేయడం ఇలా రాష్ట్రంలో పండుగ వాతావరణం ఏర్పడుతుంది ఎన్నో కారణాల చేత ఊరు వదిలివెళ్లిపోయిన ప్రతి ఒక్కరు ఊరికి బయలుదేరి సంక్రాంతి పండుగ రోజు వారి ఇంటిలో అష్టైశ్వర్యాలు కలగాలని పూజలు నిర్వహిస్తూ ఉంటారు అలాగే ప్రతి ఒక్కరూ సంక్రాంతి పండుగను జరుపుకోవాలని కోరుకుంటున్నాను.

**మీ.**
**వెలుతురు దినపత్రిక.**
**ప్రజల పక్షాన మా గొంతు.**
**తెలుగు రాష్ట్ర ప్రజలకు భోగి శుభాకాంక్షలు**


- అంబటి తిరుపతి గౌడ్
కాకతీయ విశ్వవిద్యాలయం
9949055604



# మీ ప్రభుత్వ హయాంలో చెరుకు రైతుల మొత్తం బకాయిలు ఎందుకు ఇప్పించలేదు

### రాష్ట్ర పూలే అవార్డ్ గ్రహీత, బీజేపీ మహిళా మోర్చ అసెంబ్లీ కన్వీనర్ జ్యోతి పండాల్

**జహీరాబాద్, 13 జనవరి వెలుతురు :** బీ ఆర్ ఎస్ ఎమ్మెల్యే గారు చెరుకు రైతుల పట్ల చూపించే ఆవేదనను నేను చూడలేకపోతున్నానని రాష్ట్ర పూలే అవార్డ్ గ్రహీత, బీజేపీ మహిళా మోర్చ అసెంబ్లీ కన్వీనర్ జ్యోతి పండాల్ శనివారం వారు ఒక పత్రిక ప్రకటన విడుదల చేస్తూ ఈ విధంగా అన్నారు.



మీ ప్రభుత్వ హయాంలో మాజీ మంత్రి చొరువతో 76 కోట్ల బకాయిలు ఇప్పించారని అన్నారు మరి పూర్తి బకాయిలు ఎందుకు ఇప్పించ లేక పోయారని జ్యోతి పండాల్ ప్రశ్నించారు. అలాగే కొన్ని నెలల నుండి చెరుకు రైతు కార్మీకులని నడి రోడ్డున పడేసిన యాజమాన్యం మీద మీ ప్రభుత్వం ఎలాంటి చర్యలను తీసుకుంది. చెక్కర ఫ్యాక్టరీని ఎందుకు ఇప్పటి వరకు తెరిపించి లేక పోయారు అని బీ ఆర్ ఎస్ ఎమ్మెల్యే మానిక్ రావును ఆమె సూటిగా ప్రశ్నించారు. మరి మీ ప్రభుత్వ హయాంలో మీ మాజీ మంత్రిని కూడా అప్పుడు ఈ అంశాల మీద ఎందుకు ప్రశ్నించ లేదు. ఇప్పుడు ఎందుకు బకాయిలు గురుంచి మాట్లాడుతున్నారని అన్నారు. అంటే అప్పుడు మీ ప్రభుత్వం ఉంది కాబట్టి మీ ప్రభుత్వం చేసిన తప్పులని కప్పి పుచ్చుకోవడానికి ఇప్పుడు బకాయిల గురుంచి మాట్లాడుతున్నారా అని ప్రశ్నించారు. ఎమ్మెల్యే ఎలక్షన్స్ కి ముందు ఆస్తులు అమ్మి బకాయిలు చెల్లిస్తామని బి ఆర్ ఎస్ నాయకులు అన్నారు, ఇప్పుడు ఎంపీ ఎలక్షన్స్ ఉన్నాయి కాబట్టి మళ్ళీ ఒకసారి రైతులని, కార్మికుల్ని మరియు ప్రజలని మభ్య పెడుతున్నారు అన్న విషయం అందరికీ అర్థమవుతుంది అని జ్యోతి పండాల్ వ్యాఖ్యానించారు.

# అధైర్య పడకండి... అండగా ఉంటా..

### మృతుల కుటుంబాలకు భరోసా నిచ్చిన హరీష్ రావు

**సిద్దిపేట రురల్ వెలుతురు జనవరి13:** శోకసంద్రంలో ఉన్న పలువురి మృతుల కుటుంబాన్ని పరామర్శించి మనో ధైర్యాన్ని నింపిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు

సిద్దిపేట నియోజకవర్గంలో పలువురి మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి హరీష్ రావు.. చిన్నకోడూరు మండలం లోని ఓబులపూర్ గ్రామా పార్టీ అధ్యక్షుడు సతీష్ తండ్రి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు అదేవిదంగా శంకరాయ కుంట వార్డ్ మెంబర్ రాజు తండ్రి ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించారు చిన్నకోడూరు మండల ఈనాడు జర్నలిస్ట్ తమ్ముడు ఇటీవల అనారోగ్యం తో మృతి చెందగా మాచపూర్ గ్రామం లో వారి కుటుంబాన్ని పరామర్శించారు హన్మవ మృతి తీరని లోటు

పార్టీ సీనియర్ నాయకురాలుమార్కెట్ కమిటీ డైరెక్టర్ నారాయణ రావు పేట మండలం గోపులపూర్ గ్రామానికి చెందిన పార్టీ సీనియర్ నాయకురాలు మోతె హన్మవ్వ ఇటీవల అనారోగ్యం తో మృతి చెందగా వారి కుటుంబాన్ని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు పరామర్శించారు



హన్మవ మరణం పార్టీకి తీరని లోటు అని పార్టీ కి తను అందించిన సేవలను కొనియాడారు.

ఇటీవల కోదండ రావుపల్లి గ్రామనికి చెందిన ఇద్దరు యువకులు లోకేష్ వంశీలు రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా వారి కుటుంబాన్ని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు పరామర్శించారు శోక సంద్రంలో ఉన్న తల్లితండ్రులను కుటుంబాన్ని ఓదార్చారు అదైర్య పడకండి అండగా ఉంటానని భరోసా నిచ్చారు.







వెలుతురు తెలుగు దిన పత్రిక CLASSIFIEDS











# కోమటి చెరువుపై పతంగుల పండుగను ప్రారంభించిన మాజి మంత్రి హరీష్ రావు

**సిద్దిపేట టౌన్, వెలుతురు జనవరి13:** ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు పతంగుల పండగ అంటే ఆనందం ఆహ్లాదం తో పాటు సూర్యరశ్మి ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుతుంది. పతంగుల కి దారం ఆధారం అయితే పిల్లలకు తల్లిదండ్రులు ఆధారం సిద్దిపేటలో మూడు రోజుల పాటు కన్నుల పండువగా పతంగుల పండగ జరుగుతుంది మకర సంక్రాంతి అనేది శీతాకాలపు అధికారిక ముగింపు. వెచ్చని వేడి వేసవి ప్రారంభ కాలం. మళ్లీ పాత రోజులు సంస్కృతి సంప్రదాయాను సారంగా ముందుకు సాగాలి. బతుకమ్మ పండగ రంగు రంగుల పూల తో జరుపుకుంటాం.. ప్రశాంతంగా నిండిన ఆకాశంలో ఎత్తుగా ఎగురుతున్న వివిధ రంగుల గాలిపటాల అందమైన సమ్మేళనానికి మీ కళ్ళకు ట్రీట్ ఇవ్వండి. దీంతో ఆ సూర్య కిరణాలు మనపై పడితే డీ విటమిన్ లభిస్తుంది ఈ సంక్రాంతి పండుగలో తయారుచేసే బెల్లం నువ్వుల గింజలతో లడ్డులు తయారు చేయబడతాయి. ఈ మిశ్రమంతో శరీరాన్ని వేడి చేస్తుందని నమ్ముతాం. కాబట్టి సంవత్సరంలో ఈ అత్యంత శీతల సమయానికి తగింది. పూర్వకాలంలో ప్రజలు అంటువ్యాధులు క్రిములు మొదలైన వాటిని నివారించడానికి సూర్యుని కిరణాలలో మనల్ని ఉంచేలా అనాదిగా వస్తున్న సంస్కృతి సంప్రదాయం ప్రకారం ఈ శీతాకాల రోజులు గడిపేవారు.

చివరికి ఈ ప్రత్యేక రోజున ప్రజలు గాలిపటాలు ఎగురవేసే విధంగా వినోద కార్యక్రమాలలో నిమగ్నమై ఉంటారు ఈ సంప్రదాయం చాలా పరిణామం చెంది ఇవాళ గాలిపటాలు ఎగరేసే టోర్నమెంట్ల దాకా వచ్చింది యువత పతంగి పండగలో ఉత్సాహంగా పాల్గొనాలి యువత ప్రతి అంశంలో స్ఫూర్తిగా నిలవాలి.







## తిమ్మారెడ్డిపల్లి గ్రామంలోఅయోధ్య నుండి వచ్చిన పూజిత అక్షంతల ఇంటింటికి పంపిణీ కార్యక్రమం..


**వికారాబాద్ జిల్లా ప్రతినిధి (వెలుతురు న్యూస్):**

శనివారం వికారాబాద్ జిల్లా నవాబుపేట మండలం తిమ్మారెడ్డిపల్లి గ్రామంలో గ్రామ ప్రజల ఆధ్వర్యంలో అయోధ్య నుండి వచ్చిన పూజిత అక్షంతల ఇంటింటికి పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.సందర్భంగా వారు మాట్లాడుతూ అయోధ్యలో భవ్య రామ మందిర నిర్మాణం ప్రతి ఒక్క హిందువు కల అని అన్నారు. అయోధ్య నుండి తీసుకువచ్చిన పూజిత అక్షింతలు ప్రతి ఇంటి గడపగడపకు చేరవేయడం జరిగిందని చెప్పారు.ఈ నెల 22న అయోధ్యలో జరుగబోయే రాముని ప్రాణ ప్రతిష్ఠ రోజు తమ పూజా గదిలో పూజాది కార్యక్రమాలు చేసి పూజిత అక్షంతలు తమ తలపై వేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో అడివిరెడ్డి,శివ,మల్లేశం, కమల్, మల్లేశం, విష్ణు వర్ధన్ రెడ్డి, వెంకటేషం, జనార్దన్ రెడ్డి, పురేందర్ రెడ్డి,సత్తిరెడ్డి,మల్లారెడ్డి,తిరుమలయ్య గ్రామస్తులు, యువకులు,తదితరులు పాల్గొన్నారు.

## నిషేధిత చైనా మాంజ పట్టివేత

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి (వెలుతురు న్యూస్):**

జిల్లా ఎస్పీ ఎన్ కోటి రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా టాస్క్ ఫోర్స్ ఇన్చార్జి ఎం ప్రశాంత్ వర్ధన్ మరియు వారి యొక్క సిబ్బంది ఆదివారం సాయంత్రం నాలుగు గంటల సమయంలో నమ్మదగిన సమాచారం మేరకు వికారాబాద్ పట్టణంలోని మహాశక్తి టాకీస్ చౌరస్తా వద్ద ఏర్పాటు చేసుకున్న దినేష్ మరియు



రాంబాబు పతంగి షాపులలో తనిఖీలు నిర్వహించగా ప్రభుత్వం నిషేధించిన చైనా మాంజా 6 పెద్ద చరకాలు 20 చిన్న చరకాలు 30 లూస్ ప్యాకెట్లను స్వాధీనం చేసుకుని సిజ్ చేసి వికారాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేయడం జరిగింది.

## పూణేలో ఏంఐటి స్కూల్ ఆఫ్ గవర్నమెంట్ పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో పాల్గొన్న ఢిల్లీ వసంత్

**జహీరాబాద్, 13 జనవరి వెలుతురు :**
పూణేలో నిన్న జరిగిన ఏంఐటి స్కూల్ ఆఫ్ గవర్నమెంట్ పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌కు చెందిన సామాజిక ఉద్యమకారుడు, రైతు నాయకుడు ఢిల్లీ వసంత్ పాల్గొన్నారు.



త్వరలో గ్రామీణ భారత అభివృద్ధికై జాతీయ, అంతర్జాతీయ సమ్మేళనం నిర్వహించాలని ఏంఐటి స్కూల్ ఆఫ్ గవర్నమెంట్ పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో నిర్ణయించడం జరిగింది వారు తెలిపారు. ఈ నిర్వహణలో మన సంస్థ "జీకాట్ (జీకాట్)" గ్రామోదయ ఆఫ్ కామర్స్ అండ్ టెక్నాలజీ ముఖ్య పాత్ర పోషించనున్నదని వారు పేర్కొన్నారు.

## దత్తగిరిలో బిజెపి జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం ఇంచార్జ్ కామారెడ్డి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

**జహీరాబాద్, 13 జనవరి వెలుతురు :**
సంగారెడ్డి జిల్లాలో ఆధ్యాత్మిక కేంద్రంగా బాసిల్లుతున్న ఝరాసంగం మండలంలోని బర్దిపూర్ దత్తగిరి మహారాజ్ ఆశ్రమంలో బిజెపి జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం ఇంచార్జ్ కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం మధ్యాహ్నం 12 గంటలకు ఆయన ఆశ్రమానికి చేరుకుని ఆశ్రమంలో జ్యోతిర్లింగాలకు రుద్రాభిషేకం మహా మంగళహారతి చేశారు. అనంతరం శ్రీ దత్తాత్రేయ, పంచ వృక్షాలను సందర్శించి మొక్కులు చెల్లించుకున్నారు.



వారికి ఆశ్రమ పీఠాధిపతులు అవధూత గిరి మహారాజ్, సిద్దేశ్వర స్వామి పూలమాల శాలువాలతో సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆయన వెంట బిజెపి నాయకులు మల్లికార్జున్, హరీష్ పాటిల్, వెంకటేశం కోట, సంతోష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు. స్థానిక ఝరా సంఘం నాయకులు ఆయనకు ఘనంగా సన్మానించారు.







## అనంతగిరి గుట్ట దగ్గర రోడ్డు ప్రమాదానికి గురైన ఆర్టీసీ బస్సు.. తృటిలో తప్పిన పెను ప్రమాదం..

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి (వెలుతురు న్యూస్):**
సంఘటన స్థలానికి వెళ్లి రోడ్డు ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్న వికారాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్



చిగుళ్లపల్లి రమేష్ కుమార్ ..

లిఫిట్నెస్ లేని బస్సులు నడపడం ద్వారానే ఇలాంటి ప్రమాదాలు తరచుగా జరుగుతున్నాయని తెలిసింది.. ఈ విషయాన్ని గౌరవ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ గారి దృష్టికి తీసుకెళ్లి మరిన్ని కొత్త బస్సులు మంజూరు చేయించి ఇలాంటి ప్రమాదాలు మరోసారి పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామన్న చిగుళ్లపల్లి రమేష్ కుమార్..

వికారాబాద్ అనంతగిరి గుట్ట దగ్గర పెను ప్రమాదం తప్పింది.. హైదరాబాద్ నుంచి తాండూర్ వెళ్తున్న తాండూర్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు అనంతగిరి గుట్ట దిగుతుండగా బ్రేకులు ఫెయిల్ అయ్యి అదుపుతప్పి గుంతలోకి దూసు కెళ్లింది. ఈ ప్రమాదంలో చాలామందికి గాయాలయ్యాయి. సంఘటన స్థలానికి వెళ్లిన వికారాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేష్ కుమార్ క్షతగాత్రులను పరామర్శించి ప్రమాదానికి గల కారణాలను పోలీసులను అడిగి తెలుసుకున్నారు. అందరి అదృష్టం బాగుండి డ్రైవర్ చాక చక్యంతో పెనుపరం ప్రమాదం తప్పిందని చిగుళ్లపల్లి రమేష్ కుమార్ అన్నారు.

అనంతరం వికారాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించిన ఆయన.. బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన రమేష్ కుమార్ ఫిట్నెస్ లేని బస్సులు నడపడం ద్వారానే ఇలాంటి ప్రమాదాలు తరచుగా జరుగుతున్నాయని మా దృష్టికి రావడం జరిగింది. ఈ విషయాన్ని గౌరవ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ గారి దృష్టికి తీసుకెళ్లి మరిన్ని కొత్త బస్సులు మంజూరు చేయించి ఇలాంటి ప్రమాదాలు మరోసారి పునారావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు.





## హోరాహోరిగా జరిగిన ఖిజర్ యఫై గోల్డ్ కప్ సెమిఫైనల్ మ్యాచులు

### టోర్నీలో అత్యధిక 244 పరుగుల రికార్డు సృష్టించిన ధారాసింగ్ ఎలెవన్ సిసి సంగారెడ్డి జట్టు

### సెంచరీ చేసి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కించుకొన్న కే ఎల్ శ్రీజిత్

### ఫైనల్‌కు చేరిన ధారాసింగ్ 11 సీసీ సంగారెడ్డి మరియు జెబి శేఖాపూర్ సీసీ జట్లు

**జహీరాబాద్, 13 జనవరి, వెలుతురు :**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణ కేంద్రంలోని బాగారెడ్డి క్రీడా మైదానంలో శనివారం నాడు ఖిజర్ యఫై గోల్డ్ కప్ టోర్నీలో భాగంగా ఏడవ రోజు రెండు సెమి ఫైనల్ మ్యాచులు చాలా హోరాహోరీగా సాగాయి. మొదటి సెమీస్ లో భాగంగా మ్యాచులో టాస్ ముఖ్య అతిది రాములు నేత, మోతీరం రాథోడ్ టాస్ వేసి ఆటను ప్రారంభించారు. ధారాసింగ్ ఎలెవన్ సిసి సంగారెడ్డి టాస్ గెలిచి బ్యాటింగ్ చేస్తూ నిర్ణిత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 244 పరుగులు చేయడంతో 245 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన గ్రీన్ సిటీ అచ్చంపేట 160 పరుగులకు ఆలౌట్ అవ్వడంతో ధారాసింగ్ ఎలెవన్ జట్టు 84 పరుగుల భారీ తేడాతో విజయం సాధించి ఫైనల్లో ప్రవేశించింది. ధారాసింగ్ ఎలెవన్ సిసి సంగారెడ్డి ఆటగాడు కే ఎల్ శ్రీజిత్ 107 పరుగులు సాధించి కి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును దక్కించుకొన్నాడు. కే ఎల్ శ్రీజిత్ కి ముఖ్య అతిధులు అబ్దుల్ సమి, అబ్దుల్ సమద్ ఉపాధ్యాయుల చేతుల మీదుగా మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును ఇచ్చారు.

### రెండవ సెమి ఫైనల్ మ్యాచులో సీసిఏ హైదరాబాద్ పై జెబి శేఖాపూర్ సిసి 67 పరుగుల తేడాతో విజయం

రెండవ సెమి ఫైనల్ మ్యాచు జెబి శేఖాపూర్ సిసి మరియు సీసిఏ హైదరాబాద్ జట్టుల మధ్య జరిగింది. జెబి శేఖాపూర్ సిసి జట్టు టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేస్తూ 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 217 పరుగులు చేయడంతో 218 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన సిసిఏ హైదరాబాద్ 20 ఓవర్లలో 9వికెట్ల నష్టానికి 150 పరుగులే చేయడంతో 67 పరుగుల తేడాతో శేఖాపూర్ సిసి జట్టు ఘన విజయం సాధించి ఫైనల్లో ప్రవేశించింది. అల్ రౌండర్ గా రాణించిన యుద్వీర్ కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును ముఖ్య అతిధి అల్లాడి విరేశం అల్లాడి వస్త్ర వ్యాపార అధినేత, మాజీ హెచ్ సి ఏ కార్యదర్శి మొహమ్మద్ ఫాహిం, సయ్యద్ మహేబూబ్ అలీ నవ తెలంగాణ, బిఆర్ఎస్ నాయకులు మొహమ్మద్ అబ్దుల్ రావుఫ్ చేతుల మీదుగా ఇచ్చారు.. కార్యక్రమంలో టొర్నీ అధికార ప్రతినిధి రాములు నేత, టొర్నీ అధికార ప్రతినిధి సయ్యద్ మహేబూబ్ అలీ నవ తెలంగాణ, శ్రీనివాస్ నాయక్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు, వాసు నాయక్,, తెలంగాణ వికలాంగ వేదిక అధ్యక్షుడు రాయికోటి నర్సింలు, ప్రముఖ వ్యాఖ్యాత అబ్దుల్లా సిద్దిఖీ, విజయ్ రాథోడ్, మాక్సుద్ అలీ, మహమ్మద్ అలీ, అదం యఫై, అబుద్ యఫై, అజ్మత్, పాషా, శెట్టి వెంకట్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడే ఖిజర్ యఫై గోల్డ్ కప్ ఫైనల్ పోటీలు

### ఫైనల్‌కు చేరిన ధారాసింగ్ 11 సంగారెడ్డి మరియు జెబి శేఖాపూర్ సీసీ

### ఫైనల్ క్రికెట్ పోటిల్లో ముఖ్య అతిధులుగా హాజరుకానున్న ఇద్దరు మాజీ ఇండియా ఆటగాళ్లు


**జహీరాబాద్, 13 జనవరి వెలుతురు :**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణ పరిధిలోని శ్రీ ఏం బాగారెడ్డి క్రీడా మైదానంలో జరుగుతున్న ఖిజర్ యఫై గోల్డ్ కప్ పోటీలు చివరి దశకు చేరుకున్నాయి. శనివారం నాడు ఖిజర్ యఫై గోల్డ్ కప్ అధికార ప్రతినిధి, ఆహ్వాన కమిటీ చైర్మన్ రాములు నేత ఆధ్వర్యంలో పాత్రికేయుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రాములు నేత పాత్రికేయులతో మాట్లాడుతూ జహీరాబాద్ చరిత్రలో కనివిని ఎరుగని రీతిలో ఖిజర్ యఫై గోల్డ్ కప్ అందరి సహకారంతో దిగ్విజయంగా సాగుతోందని, నేటి ఫైనల్ పోటీల్లో ఇద్దరు మాజీ ఇండియా ఆటగాళ్లు ముఖ్య అతిధులుగా హాజరవుతున్నారని, వారితో పాటు మాజీ ఆర్థిక మంత్రి తన్నీరు హరీష్ రావు, జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు బిబి పాటిల్, ఎమ్మెల్యే మణిక్ రావు, సంగరెడ్డి శాసనసభ సభ్యులు చింతప్రభాకర్, మాజీ ఎమ్మెల్యే మహాసాని భూపాల్ రెడ్డి, మాజీ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్, ఉమ్మడి మెదక్ జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్, ఇతర ప్రముఖులు కూడా పెద్ద ఎత్తున హాజరు అవుతున్నందున క్రీడా అభిమానులు పెద్దఎత్తున హాజరై ఫైనల్ పోటీలను వీక్షించి ముఖ్య అతిధులను చూసే భాగ్యం కల్పించిన యువ నాయకులు ఖిజర్ యఫైని అభినందిస్తున్నా మని, రాబోయే రోజుల్లో ఇలాంటి టొర్నీలు మరిన్ని నిర్వ హించి స్థానిక ఆటగాళ్లకు జాతీయ స్థాయిలో అడే విదంగా పాటుపడాలని కోరారు. ప్రధాన కార్యదర్శి మోతీరం రాథోడ్



మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా నిర్వహిస్తున్న ఖిజర్ యఫై గోల్డ్ కప్‌లో అన్ని కులాలు మతాల వారికి సమ ప్రాధాన్యం ఇవ్వడంపై ఖిజర్ యఫైని అభినందిస్తున్నామని, అన్ని కులమతాలకు అతీతంగా ప్రాధాన్యత ఇస్తూ తమకు టొర్నీ నిర్వాహక సభ్యులుగా అవకాశం కల్పించడంపై కృతజ్ఞత వ్యక్తం చేస్తున్నామని అన్నారు. టొర్నీ ఆహ్వాన కమిటీ ఉపాధ్యక్షుడు జహంగీర్ ఖురేషి మాజీ కౌన్సిలర్ మాట్లాడుతూ జహీరాబాద్ చరిత్రలో ఎన్నో టొర్నీలో నిర్వహించినప్పటికి ఇలాంటి టొర్నీ జరిగిన దాఖలు లేదని, ఇంతటి అంతరాష్ట్ర టొర్నీలో ఆహ్వాన కమిటీ బాద్యులుగా మాజీ కౌన్సిలర్లను ఎంపిక చేయడం తమకు దక్కిన గౌరవంగా భావిస్తున్నామని, ఉత్తర భారతదేశం, దక్షిణాది రాష్ట్రాలు, ఈశాన్య, తూర్పు ఇండియా నుంచి ఐపీఎల్, కార్పోరేట్, రంజీ ట్రాఫీ, రాష్ట్ర స్థాయి, అండర్.19, అండర్ 23 వంటి ఆటగాళ్లు జహీరాబాద్ బాగారెడ్డి క్రీడా మైదానంలో వచ్చి ఆడటం తమ ప్రాంతం అదృష్టమని, ఇందుకు ఖిజర్ యఫై గారికి కృతజ్ఞతలు తెలువుతున్నామని, రాబోయే రోజుల్లో కూడా ఖిజర్ యఫై ఎలాంటి కార్యక్రమం, క్రీడా పోటీలు ఏర్పాటు చేసిన తాము అన్ని రకాలుగా సేవ చేయడానికి సిద్ధమని, ఇంతటి పెద్ద టొర్నీ నిర్వహించిన ఖిజర్ యఫై గారికి కృతజ్ఞతలు తెలువుతున్నామని తెలిపారు, విజయ్ రాథోడ్ మాట్లాడుతూ నేటి ఫైనల్ పోటీలకు ఇద్దరు మాజీ ఇండియా స్టార్ ఆటగాళ్లు, పెద్ద సెలెబ్రెటీలు వస్తున్నందున క్రీడా అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై పోటీలను తిలకించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ యూనిస్ అలీ, అబ్దుల్లా, విజయ్ రాథోడ్, అబుద్ యఫై, అదిల్ యఫై, మొహమ్మద్ ఫసి, ప్రముఖ వ్యాఖ్యాత అబ్దుల్లా సిద్దిఖీ తదితరులు పాల్గొన్నారు.

## తిమ్మాయిపల్లిలో ఘనంగా అయోధ్య రాముని అక్షింతల పంపిణీ కార్యక్రమం

**నంగునూరు మండలం, వెలుతురు జనవరి13:** నంగునూరు మండల్ తిమ్మాయిపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్, గ్రామ పెద్దల సమక్షంలో అయోధ్య శ్రీరాముని ప్రాణ ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి అక్షింతల కార్యక్రమం శనివారం రోజు ఘనంగా గ్రామంలో పండుగ వాతావరణం లో మహిళలు మంగళ హారతులతో హనుమాన్ దేవాలయంలో పూజలు నిర్వహించి ఇంటింటికి డీజే పాటలతో, భజన కార్యక్రమం నిర్వహిస్తూ గ్రామం మొత్తం తిరిగి ప్రతి ఇంటికి అయోధ్య అక్షింతలను పంపిణీ చేయడం జరిగింది



ఈ కార్యక్రమంలో పురోహితుడు, హనుమాన్ భక్తులు మాట్లా డుతూ ప్రతి ఒక్కరు జనవరి 22వ తేదీన శ్రీరాముని ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం ప్రతి ఇంటిలో భక్తిశ్రద్ధలతో జరుపు కోవాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, గ్రామ పెద్దలు వివిధ కుల సంఘాల నాయకులు గ్రామ మహిళలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# బెల్ట్ షాపులపై పోలీసుల ముమ్మర దాడులు

### ఎవరైనా బెల్ట్ షాపులు నిర్వహిస్తే వారిపై కఠిన చర్యలు : ఎస్సై రాఘవేందర్ గౌడ్

**వెలుతురు న్యూస్ నారాయణపూర్:**
నారాయణపురం మండలంలోని బెల్టు షాపులపై ఎస్సై రాఘవేందర్ గౌడ్ ఆధ్వర్యంలో లచ్చమ్మ గూడెం, పుట్టపాక ,సర్వేల్, శేరి గూడెం, గ్రామాలలో ముమ్మర దాడులు నిర్వహించడం జరిగింది. ఎవరైనా బెల్ట్ షాపులు నిర్వహిస్తే వారి ఇల్లులను కూడా సీజ్ చేస్తాం అని ఎస్సై తెలిపారు. వైన్ షాప్ వారు కూడా బెల్ట్ షాపులకు మద్యం అమ్మితే లైసెన్స్ హోల్డర్ పైన కఠిన చర్యలు తీసుకోవటం జరుగుతుంది అని తెలిపారు.

# సంక్రాంతి సందర్భంగా జనగాం గ్రామంలో ముగ్గుల పోటీలు

### ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ కురిమిద్దె కళమ్మ నాగరాజు

**వెలుతురు న్యూస్ నారాయణపూర్:**
నారాయణపురం మండలం జనగాం గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా రామాలయం గుడి వద్ద ముగ్గుల పోటి నిర్వహించడం జరిగింది. ఈ కార్క్రమానికి ముఖ్య అతిథి గా సర్పంచ్ కురిమిద్దె కళమ్మ నాగరాజు హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళ మనులందరికి కృత్ణతలు తెలుపుతూ ముగ్గుల పోటీలో పాల్గొన్న వారికి మొదటి, రెండవ,మూడవ బహుమతులు అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి



సహకరించిన బహుమతుల దాతలు కొండోజు వెంకటేశ్వర్లు శశికళ దంపతుల కు దన్యవాద ములు తెలుపడం జరిగింది. ఈ కార్య క్రమంలో పాల్గొన్నవారు ఎదటి తిరుమలశ్, శ్రీదర్,కృష్ణ తదితరులు గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

# అక్రమ ఇసుక నిల్వలపై గన్నేరువరం పోలీసుల దాడులు

**గన్నేరువరం, వెలుతురు, జనవరి 13:** కరీంనగర్ జిల్లా గన్నేరువరం మండలంలో అక్రమ ఇసుక నిల్వలపై దాడులు చేసి 17 ట్రాక్టర్ల ఇసుకను స్వాధీనం చేసుకున్నట్లు సిఐ స్వామి, ఎస్సై చందా నరసింహారావు తెలిపారు. గన్నేరువరం మండలంలోని గుండ్లపల్లి గ్రామ శివారులో పలుచోట్ల



అక్రమ ఇసుకను నిల్వ చెసి రాత్రివేళలో సిద్దిపేట, హైదరాబాద్ కు తరలిస్తున్నారన్న సమాచారం మేరకు తమ బృందంతో దాడులు చేశామన్నారు. స్వాధీన పరుచుకున్న ఇసుక ను రెవెన్యూ అధి కారులకు అప్పగించినట్లు సిఐ తెలిపారు. అనుమతి లేక ఇసుకను అక్రమంగా తరలిస్తే కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ఉచిత వైద్య శిబిరం అభినందనీయం

### కాంగ్రెస్ యువజన నాయకుడు సుదీర్ చోప్రా

**బిచ్కుంద, వెలుతురు న్యూస్ ప్రతినిధి:** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండలం రాజుల గ్రామంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయమని కాంగ్రెస్ యువజన నాయకుడు సుదీర్ చోప్రా అన్నారు.
స్థానిక ప్రైవేటు వైద్యుల సహకారంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమానికి అతిధులుగా కాంగ్రెస్ యువజన నాయకుడు సుదీర్ చోప్రా హాజరయ్యారు. ఈ సందర్భంగా సుధీర్ చోప్రా మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజుల్ల కాంగ్రెస్ యువజన నాయకులు ఎడ్ల గంగాధర్ , అజయ్ పటేల్ , ఎడ్ల మారుతి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.









# సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఉప్పల మల్సూరు గారి నిలువెత్తు విగ్రహాన్ని ఏర్పాటు చేస్తాం

### సిరికొండ గ్రామంలో మలుసూరు కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తాం

### 25వ వర్ధంతి సభలో హామీ ఇచ్చిన ముదిరెడ్డి మధుసూదన్ రెడ్డి

**సూర్యాపేట జిల్లా వెలుతురు జనవరి 13:**
శనివారం రోజున సిరికొండ గ్రామంలో ఎం సిపిఐ యూ సూర్యాపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కార్యదర్శి షేక్ నజీర్ అధ్యక్షతన సూర్యాపేట తొలి శాసనసభ్యులు ఎంసిపిఐయూ నాయకులు సిరికొండ ముద్దుబిడ్డ కామ్రేడ్ ఉప్పల మల్సూరు గారి 25వ వర్ధంతి సందర్భంగా వారి విగ్రహానికి ఎంసిపిఐ యూ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వరికుప్పల వెంకన్న పూలమాలవేసి మన్సూర్ గారికి జోహార్లు అర్పించారు
తదనంతరం జరిగిన వర్ధంతి సభలో వెంకన్న మాట్లాడుతూ మన్సూర్ గారు మరణించి నేటికీ 25 సంవత్సరాలు అవుతున్న వారి కుటుంబం సొంత ఇల్లు లేక పూరి గుడిసెలో నివసిస్తూ కూలి పని చేసుకుంటూ జీవిస్తున్నారని గత పాలకులకు ప్రభుత్వాలకు అనేకసార్లు వారి కుటుంబానికి ఇల్లు నిర్మించాలని మన్సూర్ గారి నిలువెత్తు విగ్రహాన్ని సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేసిన పట్టించుకోలేదని వారు మరణించిన తర్వాత ఎం సిపిఐ యు ఆధ్వర్యంలో సిరికొండ గ్రామంలో అమర జీవి కామ్రేడ్ నూకల వెంకట్రాం రెడ్డి గారి నాయకత్వన స్థూపం నిర్మించడం జరిగిందని సిరికొండ రైతుబిడ్డ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముదిరెడ్డి మధుసూదన్ రెడ్డి విగ్రహ దాత గారి సహకారంతో మలుసూరు గారి నిలువెత్తు విగ్రహాన్ని ఎంసిపిఐయు నాయకత్వాన సిరికొండ గ్రామంలో ఏర్పాటు చేయడం



జరిగిందని వెంకన్న అన్నారు
సిరికొండ రైతుబిడ్డ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ముదిరెడ్డి మధుసూదన్ రెడ్డి గారు మాట్లాడుతూ నాది కాంగ్రెస్ పార్టీ అయినప్పటికీ కమ్యూనిస్టు పార్టీ నాయకులు నాలుగు సార్లు ఎమ్మెల్యే ఒకసారి సర్పంచి 20 సంవత్సరాలు ఎన్నికైనప్పటికీ ఆస్తి అంతస్తు సంపాదించుకోకుండా తనకున్న స్వంత స్థలాన్ని ప్రభుత్వ పాఠశాలకు విరాళంగా అందించి మరణించిన మలుసూరు గారి విగ్రహాన్ని 2016 సంవత్సరంలో నా సొంత ఖర్చులతో ఆనాటి కోదాడ ఎమ్మెల్యే పద్మావతి గారితో ఎంసిపిఐయు నాయకత్వాన విగ్రహం ఏర్పాటు చేయడం జరిగిందని 2016లో సూర్యాపేటలో విగ్రహం ఏర్పాటు కోసం నల్లాల బావి చౌరస్తాలు విగ్రహానికి భూమి పూజ చేయాలని ఆనాటి ఎంసిపిఐ జిల్లా కార్యదర్శి వరికుప్పల వెంకన్న అన్ని వామపక్ష పార్టీల నాయకులను అఖిలపక్ష నాయకులను ఐక్యం చేసి విగ్రహం ఏర్పాటు కోసం శంకుస్థాపన చేసే సందర్భంలో ఆనాటి ప్రభుత్వం కొంతమంది వ్యక్తులు శక్తులు అడ్డు తగిలి పోలీసులను మోహరించి 144 సెక్షన్ విధించి వెంకన్న తో పాటు కొంతమంది నాయకులను అరెస్టు చేయించిన సంగతి మనం మర్చిపోవద్దు అని మధుసూదన్ రెడ్డి గారు గుర్తు చేశారు మా కాంగ్రెస్ ప్రభుత్వంలో మొట్టమొదటిగా సిరికొండ గ్రామంలో వారి కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని వచ్చే సంవత్సరం మన్సూర్ గారి 26వ వర్ధంతి నాటికి సూర్యాపేట జిల్లా కేంద్రంలో నిలువెత్తు విగ్రహాన్ని నిలబెట్టటానికి ఎం సిపిఐ పార్టీ నాయకత్వం వహించాలని అందుకు అవసరమైతే నా సొంత ఖర్చులతో విగ్రహాన్ని ఏర్పాటు చేస్తానని రాష్ట్ర ముఖ్యమంత్రి తో మాట్లాడి ట్యాంక్ బండి పై మనసులు గారి విగ్రహం ఏర్పాటుకు కృషి చేస్తానని మధుసూదన్ రెడ్డి గారు తెలిపారు.
ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి ఏపూరి సోమన్న సిపిఎం నాయకులు కాంపాటి శ్రీను కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నందిగామ కృష్ణారెడ్డి నూకల ఉపేందర్ రెడ్డి రాజిరెడ్డి వేల్పుల విజయ్ మన్సూర్ గారి కూతురు సంపంగి కొమరమ్మ కోడలు పూలమ్మ యశోద మనుమరాలు నాగలక్ష్మి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.






# అన్నదానానికి ఆద్యం వేసింది మన సిద్దిపేట

### ఎన్నో వినూత్న కార్యక్రమాలకు నాంది పలకింది మన సిద్దిపేట: మాజి మంత్రి హరిష్ రావు

**సిద్దిపేట టౌన్, వెలుతురు జనవరి13:** సిద్దిపేట పట్టణంలోని వెంకటేశ్వర ఆలయం వద్ద అమర్ నాథ్ అన్నదాన సేవా సమితి వారు అయోధ్యలో అన్న ప్రసాద వితరణ కోసం సరుకులతో వెళ్లే వాహనాలను ప్రారంభించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు ఈ సందర్బంగా హరీష్ రావు గారు మాట్లాడుతు దక్షిణ భారతం నుండి అయోధ్యలో ఒకే లంగర్ లో అన్నము పెట్టె అవకాశం రావడం సిద్దిపేట ప్రజల అదృష్టం ఎందందు వెతికిన అందందు కలదు ఎల్లలు దాటిన మన సిద్దిపేట అన్న దానం అధ్యం వేసింది మన సిద్దిపేట ఆధ్యాత్మికతకు నెలవు అయింది ఎన్నో వినూత్న కార్యక్రమాలకు నాంది పలకింది మన సిద్దిపేట అన్ని దానాల్లో కంటే అన్నదానం గొప్పది. సిద్దిపేట పట్టణం అన్ని రంగాల్లో దేశానికి ఆదర్శంగా నిలిచింది. మాటల్లో కాదు చేతల్లో సిద్దిపేట ప్రతిష్ట ఎల్లలు దాటించాం మంచు కొండల్లో అన్నం పెట్టి కడుపు నింపుతున్న ఘనత సిద్దిపేటది. అన్నదానాలకు పెట్టింది పేరు సిద్దిపేట పేద ధనిక అని చూడకుండా అందరికి అన్నదానం చేయడం అదృష్టం... దేవాలయాల నిర్మాణాలలో మనమే అదర్శము హిందు ధర్మ రక్షణకు అమర్నాథ్ సేవ సమితి కృషి చేస్తున్నారు దైవ భక్తి కన్నా గొప్ప సేవ మరొకటి లేదు అయ్యోధ్య శ్రీరాముని సన్నిధిలో ఈ కార్యక్రమం జరగడం సిద్దిపేట ప్రజల పూర్వ జన్మ సుకృతం..





# స్నేహ పూర్వక వాతావరణంలో క్రీడలు నిర్వహించుకోవాలి

### బికేయంయు రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్

**కరీంనగర్ వెలుతురు జనవరి 13:**
గ్రామీణ ప్రాంత యువకులు స్నేహ పూర్వక వాతావరణంలో క్రీడలు నిర్వహించుకోవాలని బికేయంయు రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్ తెలిపారు. శనివారం రోజున సంక్రాంతి పండుగను పురస్కరించుకుని అక్కన్నపేట మండలం అంతకపేట గ్రామంలో జరుగుతున్న క్రేకేట్ పోటీలను ప్రారంభించారు.
ఈ సందర్భంగా సృజన్ కుమార్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో యువకులు క్రీడల పై దృష్టి సారించాలని,మానసిక ఉల్లాసానికి, శారీరక దృఢత్వానికి ఉపయోగ పడతాయని, యువత నిత్యం సెల్ ఫోన్లతో కుస్తీ పడకుండా క్రీడల్లో పాల్గొని స్నేహ భావం పెంపొందించుకోవాలని,గెలుపు ఓటములు సహజంగా ఉంటాయాని, గెలిచిన వారు పొంగి పోకుండా, ఒడినవారు కుంగిపోకుండా వచ్చిన గెలుపును అందరు పంచుకోవాలని అన్నారు.
అన్ని గ్రామాల యువకులు మన గ్రామంలో నిర్వహించే అంతకపేట ప్రీమియం లీగ్ క్రికెట్ మ్యాచ్‌ని ఆదర్శంగా తీసు కునేలా సాహుద్భావ వాతావరణంలో జరుగాలని అన్ని వర్గాల యువకులు ఐక్యతగా నిలవాలని అన్నారు.
ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఇర్రి లావణ్య రాజిరెడ్డి, ఎంపీటీసీ కంది రజిత శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు,మాజీ సర్పంచ్ జంగపల్లి ఐలయ్య వివిధ పార్టీల నాయకులు జంగపల్లి శ్రీనివాస్, కాశబోయిన రవి,భువనగిరి రాజు,బండి శ్రీనివాస్‌తో పతి క్రికెట్ ప్రీమియం లీగ్ నిరవ హకులు నాగిళ్ళ పవన్ శర్మ,కొయ్యడ క్రాంతి కుమార్, రాయి రెడ్డి మహేందర్ రెడ్డి,కంది అజయ్,పూదరి ప్రకాష్, నరేష్, సాంబ తదితరులు పాల్గొన్నారు.





# ఇంటింటికి రాముని అక్షింతలు పంపిణీ

**చిట్యాల మండలం వెలుతురు జనవరి 13:**
తాళ్లవెళ్ళంల గ్రామంలో అయోధ్య శ్రీ రాముని అక్షింతలు ఇంటి ఇంటి పంపిణీ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువత భారీ సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా వడ్డీపల్లి శ్రీశ్కెలం సరిత, వడ్డీపల్లి లక్ష్మిపతి ఎంపీటీసీ, పానుగుల్లా అంజయ్య ఉప సర్పంచి, నకరికంటి అంజయ్య, వెంకన్న ,రాములు, కొమ్మ గోని మహేష్, బొడ్డుపల్లి శ్రీను, పాల్లాద్రి శ్రీను, గొప్పగోని వెంకన్న, పానుగుల్లా వెంకన్న, నకరికంటి నగేష్ తదితరులు పాల్గొన్నారు.



## వికారాబాద్ జిల్లా విశ్రాంత టిఎస్ఆర్‌టిసి ఉద్యోగుల సంఘం నూతన డైరీని ఆవిష్కరించిన అధ్యక్షులు అర్ద సుధాకర్ రెడ్డి

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి (వెలుతురు న్యూస్):** వికారాబాద్ జిల్లా టిఎస్ఆర్టిసి రిటైర్డ్ ఉద్యోగుల సంఘం తరపున జిల్లా టి ఎస్ ఆర్ టి సి రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్. అర్ధ. సుధాకర్ రెడ్డి తెలంగాణ స్టేట్ రోడ్ ట్రాన్స్పోర్ట్ కార్పొరేషన్



రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ 2024 సంవత్సర నూతన డైరీ నీ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి ని సంఘం పెద్దలు పూలమాల లు,శాలువాతో సన్మానించారు, ఈ సందర్భంగా జిల్లాలోని విశ్రాంత ఉద్యోగులు టిఎస్ఆర్టిసి సమావేశాలు సభలు నిర్వహించుకునేందుకు విలువగా స్థలము భవన నిర్మాణం కోసం సహకరించాలని వినతిపత్రం అందించడం జరిగింది.. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి గారు తమ విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందించి లితెలంగాణ శాసనసభాపతి, వికారాబాద్ శాసనసభ్యులు శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ లి దృష్టికి తీసుకెళ్లి తమ సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేస్తారని తెలియజేశారు ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో టి ఎస్ ఆర్ టి సి జిల్లా రిటైర్డ్ ఉద్యోగ సంఘం అధ్యక్షులు ఎం . సాయన్న , సెక్రటరీ అబ్దుల్ జబ్బార్ , ఎండీ. ఫాజిల్, బి అర్ రెడ్డి, సిద్ధిక్, మన్నన్, రహీం, అనీఫ్ , సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు

## జహీరాబాద్ లోక్‌సభ ఎంపి బీజేపీదే

**- కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణా రెడ్డి**

**మోడీ గారు హ్యాట్రిక్ ప్రధాని కావడం పక్కా: బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి సంగప్ప**

**నారాయణ ఖేడ్ వెలుతురు జనవరి 13:** రాబోయే ఎన్నికల్లో జహిరాబాద్ లోక్ సభ స్థానం నుంచి బీజేపీ గెలవడం ఖాయం అని కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి అన్నారు. లోక్ సభ ఎన్నికల్లో బిజెపి జహిరాబాద్ ఎన్నికల ఇంఛార్జిగా నియమితులయ్యాక వెంకటరమణారెడ్డి శనివారం నాడు జహిరాబాద్, నారాయణఖేడ్, అందోల్ అసెంబ్లీ నియోజకవర్గాల్లో పార్టీ క్యాడర్‌తో సమావేశమయ్యారు. నారాయణఖేడ్‌లో



సాయిబాబా ఫంక్షన్ హాల్‌లో బిజేపీ నియోజకవర్గ నాయకులతోసమావేశమైన రమణారెడ్డి జహిరాబాద్ గెలుపుపై ధీమా వ్యక్తం చేశారు. సమావేశంలో పాల్గొన్న పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి జెనవాడే సంగప్ప మాట్లాడుతు శ్రీ నరేంద్ర మోడీగారు దేశాని హ్యాట్రిక ప్రధాని కావడం ఖాయం అని అన్నారు. లోక్ సభ ఎన్నికల్లో బిజేపీ జెండా ఎగరడం ఖాయం అని చెప్పారు.

ఈ సమావేశంలో సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు నరేందర్ రెడ్డి, బిజెపి నాయకులు బద్దం మహిపాల్ రెడ్డి, మురళీధర్ గౌడ్, బాణాల లక్ష్మారెడ్డి, సుభాష్ రెడ్డి, జైపాల్ రెడ్డి, రవిగౌడ్, రజినీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ నగరపాలక సంస్థలో అవినీతి రాజ్యమేలుతుంది..

**అవినీతికి అడ్డగా మున్సిపల్ కార్పొరేషన్‌ను మార్చిన మేయర్.**

**బిజెపి కరీంనగర్ అసెంబ్లీ కన్వీనర్ దుబాల శ్రీనివాస్...**

**కరీంనగర్ వెలుతురు జనవరి 13:** కరీంనగర్ నగర పాలక సంస్థలో అవినీతి రాజ్యమేలుతుందని, మేయర్ సునీల్ రావు మున్సిపల్ కార్పొరేషన్ ను అవినీతికి అడ్డాగా మార్చారని బిజెపి అసెంబ్లీ కన్వీనర్ దూబల శ్రీనివాస్ ఆరోపించారు. శనివారం కరీంనగర్లోని ఆయన మాట్లాడుతూ నగరపాలక సంస్థలో ప్రజా ప్రతినిధులు ,అధికారులు కుమ్మక్కైకోట్లుదండు కుంటున్నారన్నారు. వాడకంలో లేని వాహనాలకు సైతం బిల్లులు దండుకుంటున్నారని, డీజిల్ వాడకం పేరిట భారీ కుంభకోణం జరిగిందని ఆయన ఆరోపించారు. స్మార్ట్ సిటీ వర్క్సలో నాణ్యత లోపాలు, జంక్షన్ల నిర్మాణంలో , రహదారులు , డ్రైనేజీల నాసిరకం పనులు జరిగాయన్నారు, ముఖ్యంగా కాంట్రాక్టర్ల దగ్గర కమిషన్లకు కాసులకు నగరపాలక సంస్థ



మేయర్ అలవాటు పడ్డారని , అందుకే నాసిరకం పనులపై నోరు మెదపడం లేదన్నారు. నగరపాలక సంస్థలో జరుగుతున్న అవినీతిపై , అక్రమాలపై బిఆర్ఎస్ నేత మాజీ మేయర్ రవీందర్ సింగ్ బాహాటంగానే వ్యాఖ్యలు చేశారని, 130 కోట్ల అవినీతి జరిగిందనే విషయంపై ఆరోపణలు చేశారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. సొంత పార్టీ నేతలే మేయర్ సునీల్ రావు అవినీతిపై ఆరోపణలు చేస్తున్నారని, అవినీతికి ఇంతకంటే ఉదాహరణ ఏమి అవసరం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నగరపాలక సంస్థ అవినీతి అక్రమాలపై సమగ్ర దర్యాప్తు జరిపించాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

## గంజాయి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులు అరెస్టు...

**రంగారెడ్డి జిల్లా వెలుతురు జనవరి 13:** రంగారెడ్డి జిల్లా అసిస్టెంట్ కమిషనర్ శ్రీ చంద్రయ్య గారి ఆదేశాల మేరకు శనివారం రోజున ఉదయం రామోజీ ఫిలిం సిటీ వద్ద రూట్ వాచ్ నిర్వహించగా ఒరిస్సా ఛత్తీస్గడ్ నుంచి హైదరాబాద్‌కు తరలిస్తున్న గంజాయిని స్వాధీనం చేసుకుని ఇరువురిని అదుపులోనికి తీసుకోవడం జరిగింది వారి వద్ద నుంచి మూడు కిలోల గంజాయిని స్వాధీనం చేసుకోవడం జరిగినది ఇట్టి దాడులలో రంగారెడ్డి జిల్లా ఎన్ఫోర్స్మెంట్ అసిస్టెంట్ ఎక్సైజ్ సూపర్డెంట్ శ్రీ జే జీవన్ కిరణ్ మరియు సిఐలు శ్రీనివాస్ సుభాష్ చంద్ర చంద్రశేఖర్ మరియు ఎస్ఐలు విష్ణు గౌడ్ లక్ష్మీనారాయణ మరియు సిబ్బంది పాల్గొన్నారు తదుపరి చర్యల నిమిత్తం హయత్ నగర్ ఎక్సైజ్ స్టేషన్ కు హ్యాండ్ ఓవర్ చేయడం జరిగినది.



## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**- కేంద్ర మంత్రి శ్రీ ఆర్ కె సింగ్.**

**హైదరాబాద్‌లోని బాగ్ లింగంపల్లిలో 'వికసిత్ భారత్' సంకల్ప సభ.**

**హైదరాబాద్ వెలుతురు జనవరి 13:** దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న 'వికసిత్ భారత్ సంకల్ప యాత్ర'లో భాగంగా శనివారం హైదరాబాద్ లోని బాగ్ లింగంపల్లిలో నిర్వహించిన సభలో కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమము లో కేంద్ర విద్యుత్, పునరుత్పాదక ఇంధన శాఖ మంత్రి శ్రీ ఆర్ కె సింగ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో కేంద్ర మంత్రి మాట్లాడుతూ పేద ప్రజల కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమములో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జనరల్ మేనేజర్ శ్రీ దెబాశిష్ మిశ్రా, డిప్యూటీ జనరల్ మేనేజర్ శ్రీ మోహన్ దాస్, లీడ్ బ్యాంక్ జిల్లా మేనేజర్ శ్రి సుబ్రహ్మణ్యం, స్థానిక కార్పొరేటర్ శ్రీ రవి చారి తదితరులు పాల్గొన్నారు. సభ ప్రాంగణములో వివిధ బ్యాంకులతో పాటు 'ఉజ్వల', 'ఆధార్' స్టాల్ లను ఏర్పాటు చేసి అర్హులైన లబ్దిదారులకు సేవలు అందించడమే మే కాక




ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 2024 కాలెండర్ తో పాటు కేంద్ర ప్రభుత్వ పథకాల పై రూపొందించిన బుక్ లెట్ ను, గత 10 ఏళ్లలో కేంద్ర ప్రభుత్వం తెలంగాణ కు అందించిన సహాయం పై రూపొందించిన బ్రోచర్‌ను కేంద్ర మంత్రి శ్రీ ఆర్ కె సింగ్ ఆవిష్కరించారు.







## గోవు గోవిందుడు గీత అనే నినాదంతో లక్షసాధన ఫౌండేషన్

**హైదరాబాద్ వెలుతురు జనవరి 13:** శనివారం రోజున బషీర్బాగ్ ప్రెస్ క్లబ్‌లో లక్ష్యసాధన ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీవారి తిరుమలమహాపాదయాత్రకు పోదాం రండి గోవిందునికోసం నడుద్దాం గోమాత కోసం నడుద్దాం భగవద్గీత కోసం నడుద్దాం పకృతి మాత చెట్ల కోసం నడుద్దాం మనుషులందరూ సమానమే అంటూ నడుద్దాం మన పిల్లల్ని మద్యపానం ధూపపానం నుండి రక్షించేందుకు నడుద్దాం మన గుండెను కాపాడుకోవడం కోసం నడుద్దాం అందరం అడుగుల్లో అడుగులు వేసుకుంటూ గడప గడపకు గోవు గోవిందుడు.గీతను అందిస్తూ రండి రండి తిరుమల మహా పాదయాత్రకు రండి అంటూ శ్రీవారి తిరుమల మహా పాదయాత్ర సంకల్ప దీక్ష పారాయణులు శ్రీమన్ గట్టు అరుంధతి రంగాచార్యులు మాట్లాడుతూ గడపగడపకు గోవిందుడు గీత అనే నినాదంతో శ్రీవారి తిరుమల మహా పాదయాత్రను 21- 1 -2024 ఆదివారం హైదరాబాద్ కూకట్పల్లి కెపిహెచ్బి కాలనీ నుండి ప్రారంభమవుతుందని గట్టు రంగాచార్యులు గారు వివరించారు ఈ పాదయాత్ర సుమారు 40 రోజులు కలిసి నడుస్తూ ప్రతి గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం చేస్తూ గ్రామంలో అందరికీ కళ్యాణ .. భోజనం ఏర్పాటు చేసి భక్తుల చేత నక్షత్ర వనంలో దేవత వృక్షాలు నాటిస్తూ అనేక సాంస్కృతిక సేవా కార్యక్రమాలు చేసుకుంటూ ముందుకు నడుస్తారని ప్రజ్ఞా రాజు వివరించారు.

ఈ పాదయాత్రలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని కవులు రచయితలు కళాకారులు భక్తి పరులు తమ వంతు సహకారం చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో బైలురు యోగేష్ ప్రభు, అచ్యుతరావు,కళ్యాణ్ సింగ్ స్వామి, తిరుపతి గిరి ప్రభాకర్ జి,బడే సాబ్, గంట మనోహర్ రెడ్డి, శిల్పారెడ్డి,అనుశ్రీ,తదితరులు పాల్గొన్నారు.






## డియ్యూలో నిర్వహించిన తొలి బీచ్ క్రీడల విజేత మధ్యప్రదేశ్

**'మహా'రాష్ట్రను మట్టికరిపించి బీచ్ సాకర్ స్వర్ణం 'తన్నుకు'పోయిన లక్షద్వీప్**

**డియ్యూ బీచ్ క్రీడలు విజయవంతం.. సముద్ర తీర క్రీడల నిర్వహణకు ఇది నాంది: అనురాగ్ ఠాకూర్**

**న్యూఢిల్లీ, డియ్యూ వెలుతురు 13 జనవరి 2024:**

దేశంలో తొలిసారి సముద్ర తీర బహుళ క్రీడాపోటీల్లో భాగంగా డియ్యూలో నిర్వహించిన బీచ్ క్రీడలు-2024 విజయవంతమయ్యాయి. డియ్యూలో సహజ సౌందర్యం ఉట్టిపడే, ప్రతిష్టాత్మక 'బ్లూ ఫ్లాగ్' ధ్రువీకరణగల ఘోఘ్లా బీచ్‌లో ఈ క్రీడలు నిర్వహించబడ్డాయి. అయితే, సముద్ర తీరంలేని, నాలుగువైపులా భూభాగంతో నిండిన మధ్యప్రదేశ్ ఈ క్రీడల్లో ఓవరాల్ ఛాంపియన్‌గా నిలవడం విశేషం. ఈ మేరకు 7 స్వర్ణాలుసహా మొత్తం 18 పతకాలతో పట్టికలో అగ్రస్థానంలో నిలిచింది. మధ్యప్రదేశ్ క్రీడాకారుల బృందం సాధించిన ఈ విశిష్ట విజయంతో రాష్ట్ర క్రీడా నైపుణ్యంతో పాటు ప్రతిభావంతులకు అక్కడ లభిస్తున్న ప్రోత్సాహాన్ని కూడా ప్రముఖంగా చాటింది.

ఇక 3 స్వర్ణాలతోపాటు 14 పతకాలతో మహారాష్ట్ర రెండో స్థానంలో సాధించగా- తమిళనాడు, ఉత్తరాఖండ్ రాష్ట్రాలుసహా అతిథ్య దాద్రా-నాగర్ హవేలీ, డియ్యూ-దమన్ కేంద్రపాలిత ప్రాంతాలు తలా 12 పతకాలతో ఆ తర్వాతి స్థానాల్లో నిలిచాయి. ఇక అస్సాం 8 పతకాలు సాధించగా, అందులో 5 స్వర్ణాలు కావడం గమనార్హం.

ఉత్కంఠ భరితంగా సాగిన ఈ క్రీడల్లో భాగంగా బీచ్ సాకర్ ఫైనల్స్‌లో అతిచిన్న లక్షద్వీప్ జట్టు 'మహా'రాష్ట్ర జట్టుపై హోరాహోరీగా తలపడి 5-4 గోల్స్ తేడాతో స్వర్ణ పతకం తన్నుకుపోయింది. తద్వారా ఈ ప్రాచీన ద్వీప ప్రాంతం చారిత్రక విజయం నమోదు చేసింది. ఈ గెలుపు పతక విజేతల జాబితాకు వైవిధ్యం జోడించడమేగాక డియ్యూ బీచ్ క్రీడలు-2024 దేశవ్యాప్తంగా సార్వజనీన ప్రభావం చూపడాన్ని ప్రస్ఫుటం చేసింది.

దేశంలోని 28 రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల నుంచి 21 ఏళ్లలోపు వయసున్న 1,404 మంది క్రీడాకారులు, 205 మంది నిర్వహణాధికారుల మద్దతుతో పాల్గొన్న ఈ క్రీడలు జనవరి 4-11 వరకూ నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా వివిధ క్రీడలలో ఆటగాళ్లు అత్యుత్తమ ప్రతిభ, నైపుణ్యం ప్రదర్శించారు.

# నూతన పారిశ్రామిక కారిడార్లకు అనుమతులు ఇవ్వండి

మొదటి పేజీ తరువాయి..

పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్‌కు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్-నాగ్‌పూర్ పారిశ్రామిక కారిడార్‌కు కేంద్ర ప్రభుత్వం తుది అనుమతులు మంజూరు చేయాలని కోరారు. కేంద్రం తుది అనుమతులు మంజూరు చేస్తే రాష్ట్రానికి రూ.2,300 కోట్లు విడుదలవుతా యన్నారు. తెలంగాణకు జాతీయ చేనేత సాంకేతిక కేంద్రం మంజూరు చేయాలని కేంద్ర మంత్రి పీయూష్ గోయల్‌ను సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. రాష్ట్రంలో ఏడు చేనేత క్లస్టర్స్ ఉన్నాయని, ఐఐహెచ్ మంజూరు చేస్తే నేత కార్మికులు ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుని ఆదాయాలు పెంచుకునేందుకు అవకాశం ఉంటుందని వివరించారు. ఐఐహెచ్‌టీ ఎక్స్‌టెన్షన్ సెంటర్ ఏర్పాటుకు కేంద్ర మంత్రి సానుకూలత వ్యక్తం చేశారు. కేంద్ర మంత్రి పీయూష్ గోయల్‌తో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆయన కార్యాలయంలో శనివారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి సంబంధించిన పలు సమస్యలను ముఖ్యమంత్రి కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. హైదరాబాద్-వరంగల్ పారిశ్రామిక కారిడార్‌లో ప్రాధాన్య అంశంగా ఫార్మా సిటీని గత ప్రభుత్వం ప్రతిపాదించిందని, దానిని ఉప సంహరించుకొని నూతన ప్రతిపాదనలు పంపేందుకు అనుమతించాలని కేంద్ర మంత్రిని ముఖ్యమంత్రి కోరారు. యూపీఏ ప్రభుత్వ హయాంలో హైదరాబాద్‌కు నేషనల్ డిజైన్ సెంటర్ (ఎన్ఐడీ) మంజూరు చేసిందని, నాటి కేంద్ర మంత్రి ఆనంద్ శర్మ దానికి శంకుస్థాపన చేశారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రి గోయల్‌కు గుర్తు చేశారు. రాష్ట్ర విభజన తర్వాత ఎన్ఐడీని విజయవాడకు తరలించారని, ఈ నేపథ్యంలో తెలంగాణకు ఎన్ఐడీ మంజూరు చేయాలని కోరారు. ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు కేంద్ర ప్రభుత్వం నెల్లూరు జిల్లాకు మెగా లెదర్ పార్క్ మంజూరు చేసిందని కేంద్ర మంత్రితో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. కరీంనగర్, జనగాం జిల్లాల్లో లెదర్ పార్క్ ఏర్పాటుకు అవసరమైన భూములున్నాయని, కేంద్ర ప్రభుత్వం మెగా లెదర్ పార్క్ మంజూరు చేస్తే వెంటనే భూమి కేటాయిస్తామని కేంద్ర మంత్రికి సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఇది మంచి ప్రతిపాదన అని, ఇందుకు సంబంధించిన అంశాన్ని పరిగణనలోకి తీసుకోవాలంటూ కేంద్ర మంత్రి సమావేశంలో పాల్గొన్న కేంద్ర అధికారులకు సూచించారు. కేంద్ర ప్రభుత్వం పీఎం మిత్ర పథకంలో భాగంగా వరంగల్‌లోని మెగా టెక్స్‌టైల్ పార్క్‌కు బ్రౌన్ ఫీల్డ్ హోదా ఇచ్చిందని, దానికి గ్రీన్‌ఫీల్డ్ హోదా ఇవ్వాలని కేంద్ర మంత్రిని ముఖ్యమంత్రి అభ్యర్థించారు. బ్రౌన్‌ఫీల్డ్ నుంచి గ్రీన్ ఫీల్డ్‌కు మార్చితే పార్క్‌కు గ్రాంట్ల రూపంలో అదనంగా రూ.300 కోట్ల నిధులు వస్తాయని, ఇది అక్కడి పరిశ్రమలకు ఉపయోగకరంగా ఉంటుందని అభిప్రాయపడ్డారు. టెక్నికల్ టెక్స్ టైల్స్ (బుల్లెట్‌ప్రూఫ్ జాకెట్లు, కన్వేయర్ బెల్టులు, ఎయిర్ బ్యాగ్‌లు తదితరాలు) టెస్టింగ్ సెంటర్ల ఏర్పాటుకు సుముఖంగా ఉన్నామని ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందన్నారు. ఈ విషయంలో తెలంగాణ ఇప్పటికే సంసిద్ధత వ్యక్తం చేసినందున రాష్ట్రానికి టెస్టింగ్ సెంటర్ మంజూరు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోరారు. కేంద్ర ప్రభుత్వ పథకాల నుంచి కేంద్రం, రాష్ట్రానికి రావల్సిన నిధులు విడుదల చేయాలని, రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని సీఎం రేవంత్ కేంద్ర మంత్రిని కోరారు. రాష్ట్రాభివృద్ధికి సహకరిస్తామని కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కలకు కేంద్ర మంత్రి అభినందనలు తెలిపారు. సమావేశంలో కేంద్ర పరిశ్రమల శాఖ సంయుక్త కార్యదర్శి బాలాజీ, కేంద్ర జౌళి శాఖ అదనపు కార్యదర్శి రోహిత్ కన్సల్, రాష్ట్ర జౌళి, చేనేత శాఖ డైరెక్టర్ అలుగు వర్షిణి, టీఎస్ఐఐసీ సీఈవో మధుసూదన్, ఢిల్లీ తెలంగాణ భవన్ ఓఎస్డీ సంజయ్ జాజు, రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్ తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణకు లెదర్ పార్క్ మంజూరు చేయండి

హైదరాబాద్-నాగ్‌పూర్ పారిశ్రామిక కారిడార్‌కు కేంద్ర ప్రభుత్వం తుది అనుమతులు మంజూరు చేయాలని, దీనివల్ల రాష్ట్రానికి రూ. 2,300 కోట్లు విడుదలవుతాయని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. యూపీఏ ప్రభుత్వ హయాంలో హైదరాబాద్‌కు నేషనల్ డిజైన్ సెంటర్ (ఎన్ఐడీ) మంజూరైందని, నాటి కేంద్ర మంత్రి ఆనంద్‌శర్మ దానికి శంకుస్థాపన చేశారని గుర్తుచేశారు. అయితే, రాష్ట్ర విభజన తర్వాత ఎన్ఐడీని విజయవాడకు తరలించారని, ఈ నేపథ్యంలో తెలంగాణకు మరో ఎన్ఐడీ మంజూరు చేయాలని కోరారు. ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు కేంద్ర ప్రభుత్వం నెల్లూరు జిల్లాకు మెగా లెదర్ పార్ మంజూరు చేసిందని గుర్తుచేస్తూ.. తెలంగాణలో కరీంనగర్, జనగాం జిల్లాల్లో లెదర్ పార్ ఏర్పాటుకు అవసరమైన భూములున్నాయని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం మెగా లెదర్ పార్ మంజూరు చేస్తే వెంటనే భూమి కేటాయిస్తామని తెలిపారు. దీనిపై కేంద్రమంత్రి స్పందిస్తూ, ఇది మంచి ప్రతిపాదన అని, ఇందుకు సంబంధించిన అంశాన్ని పరిగణనలోకి తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు.

### రాష్ట్రానికి రావాల్సిన నిధులు ఇవ్వండి

కేంద్ర ప్రభుత్వ పథకాల నుంచి రాష్ట్రానికి రావల్సిన నిధులు విడుదల చేయాలని, రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని సీఎం కోరారు. రాష్ట్ర పౌరసరఫరాల శాఖకు కేంద్రం నుంచి రావాల్సిన రూ. 4,256 కోట్ల ధాన్యం సబ్సిడీ నిధులను ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో ధాన్యం సేకరణ, యాసంగి బాయిల్డ్ రైస్ సమస్య, సీఎమ్మార్ గడువు పెంపు తదితర అంశాలపై చర్చించారు. సమావేశంలో కేంద్ర పరిశ్రమల శాఖ సంయుక్త కార్యదర్శి బాలాజీ, కేంద్ర జౌళిశాఖ అదనపు కార్యదర్శి రోహిత్ కన్సల్, రాష్ట్ర జౌళి, చేనేత శాఖ డైరెక్టర్ అలుగు వర్షిణి, టీఎస్ఐఐసీ సీఈవో మధుసూదన్, ఢిల్లీ తెలంగాణ భవన్ ఓఎస్డీ సంజయ్ జాజు, రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్ తదితరులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్సీ అభ్యర్థులపై అధిష్ఠానంతో చర్చ

అంతకుముందు సీఎం రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో ఎమ్మెల్యే కోటా, గవర్నర్ కోటా ఎమ్మెల్సీల అభ్యర్థుల ఎంపికకు సంబంధించి చర్చించినట్లు తెలిసింది. ముందుగా ఎమ్మెల్యే కోటా ఎన్నికలకు నోటిఫికేషన్ వచ్చిన నేపథ్యంలో ఎవరిని అభ్యర్థులుగా ప్రకటించాలనే అంశంపై చర్చించారు. ఇప్పటికే ఇద్దరు అభ్యర్థుల ఎంపికపై ఓ అంచనాకు వచ్చినట్టు తెలిసింది. ఇదిలా ఉంటే రెండో విడత భారత్ జోడో న్యాయ యాత్రను కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఆదివారం మణిపూర్ నుంచి ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్‌రెడ్డితోపాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పలువురు మంత్రులు హాజరు కానున్నారు. అనంతరం సీఎం తిరిగి రాష్ట్రానికి రానున్నారు.

### టెక్స్‌టైల్ పార్క్‌ను గ్రీన్‌ఫీల్డ్‌కు మార్చండి

కేంద్ర ప్రభుత్వం పీఎం మిత్ర పథకంలో భాగంగా వరంగల్‌లోని మెగా టెక్స్‌టైల్ పార్‌కు బ్రౌన్ ఫీల్డ్ హోదా ఇచ్చిందని, దానికి గ్రీన్‌ఫీల్డ్ హోదా ఇవ్వాలని కేంద్రమంత్రిని సీఎం అభ్యర్థించారు. గ్రీన్‌ఫీల్డ్‌కు మార్చితే పార్‌కు గ్రాంట్ల రూపంలో అదనంగా రూ.300 కోట్ల నిధులు వస్తాయని, ఇది అకడి పరిశ్రమలకు ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. టెక్నికల్ టెక్స్‌టైల్స్ (బుల్లెట్ ప్రూఫ్ జాకెట్లు, కన్వేయర్ బెల్టులు, ఎయిర్ బ్యాగ్‌లు తదితరాలు) టెస్టింగ్ సెంటర్ల ఏర్పాటుకు సుముఖంగా ఉన్నామని ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో తెలంగాణకు సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ ఫర్ టెక్నికల్ టెక్స్‌టైల్స్ /టెస్టింగ్ సెంటర్‌ను మంజూరు చేయాలని కోరారు. రాష్ట్రంలో ఏడు చేనేత క్లస్టర్స్ ఉన్నాయని తెలుపుతూ.. తెలంగాణకు జాతీయ చేనేత సాంకేతిక కేంద్రం(ఐఐహెచ్‌టీ)ని మంజూరు చేయాలని విజ్ఞప్తిచేశారు. ఐఐహెచ్ మంజూరు చేస్తే నేత కార్మికులు ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుని ఆదాయాలు పెంచుకునేందుకు అవకాశం ఉంటుందని వివరించారు.

# ప్రజలకు ప్రముఖుల సంక్రాంతి శుభాకాంక్షలు

మొదటి పేజీ తరువాయి..

పండుగ సంబురాలు జరుపుకోవాలని అన్నారు. సకల జన హితానికి, ప్రగతి పథానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని సీఎం హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలకు బీఆర్ఎస్ అధినేత కే చంద్రశేఖరరావు మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. మకరరాశిలోకి సూర్యుడి ప్రవేశంతో ప్రారంభమయ్యే ఉత్తరాయణం పుణ్యకాలమన్నారు. ప్రజల జీవితాల్లో సంక్రాంతి సుఖ సంతోషాలు నింపాలని ఆకాంక్షించారు. ప్రజలు సిరి సంపదలతో, భోగ భాగ్యాలతో తులతూగాలన్నారు. సంక్రాంతి పండగను ఆనందంగా జరుపుకోవాలన్నారు. తెలంగాణ ప్రజలకు మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా కేంద్రంలోని కోమటి చెరువు పై కైట్ ఫెస్టివల్‌నీ శనివారం నాడు ప్రారంభించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ... పతంగుల పండగ అంటే ఆనందం, ఆహ్లాదంతో పాటు సూర్యరశ్మి ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుతుందన్నారు. పతంగులకి దారం ఆధారం అయితే పిల్లలకు తల్లిదండ్రులు ఆధారమని చెప్పారు. సిద్దిపేటలో మూడు రోజుల పాటు కన్నుల పండువగా పతంగుల పండగ జరుగుతుందని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# మొండితనంతో దేన్నీ సాధించలేం

మొదటి పేజీ తరువాయి..

సూచించింది సర్వోన్నత న్యాయస్థానం. ఉన్నత స్థానంలో ఉండి.. ఇలా గొడవలు పడి.. ఒకరినొకరు కించపరుచుకుంటూ.. సభ్య సమాజానికి ఏం మెసేజ్ ఇస్తున్నారని న్యాయమూర్తి ఇరువురిని ప్రశ్నించారు. ఇలా బహిరంగ ఆరోపణల వల్ల ఎలా ఉపయోగం ఉండదన్నారు. అయితే రోహిణి సింధూరి మాత్రం పట్ట వీడలేదు. సోషల్ మీడియాలో తనను కించపరుస్తూ పెట్టిన పోస్టులు తొలగిస్తే సరిపోదన్నారు. తనను ఇబ్బంది పెట్టిందనందుకు సారీ చెప్పాల్సిందే అని పట్టుబట్టారు. దీంతో కేసు విచారణను మార్చి 15కు వాయిదా వేశారు న్యాయమూర్తి జస్టిస్ ఓకా. కన్నడనాట ఈ ఇద్దరు మహిళా సివిల్ సర్వీస్ అధికారులు మధ్య అప్పట్లో మాటల యుద్ధం నడిచింది. ఐఏఎస్ రోహిణి సింధూరికి వ్యతిరేకంగా ఐపీఎస్ డి. రూపా ముద్గిల్ ఫేస్‌బుక్‌లో తీవ్ర విమర్శలతో పలు పోస్టులు చేశారు. రోహిణి సింధూరి వ్యక్తిగత ఫొటోలను పోస్ట్ చేసి ఆమె పాల్పడుతున్న అక్రమాలు ఇవీ అని పలు ఆరోపణలను గుప్పించారు. రోహిణిపై ఎందుకు చర్యలు తీసుకోవటం లేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. సోషల్ మీడియా వేదికగా ఇద్దరు ఉన్నతాధికారులు పరస్పర ఆరోపణలు చేసుకోవడంతో ఇష్యూ హాట్‌టాపిక్ అయ్యింది. ఐపీఎస్ రూపా ముద్గల్ తన ఫోటోలు సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంపై ఐఏఎస్ రోహిణి సింధూరి మండిపడ్డారు. దీనిపై న్యాయపోరాటం చేస్తానన్నారు. ఫొటోలను బయటపెట్టడం, నిరాధార ఆరోపణలు చేయడం ద్వారా రూపా తనపై దుష్ప్రచారం సాగిస్తోందని ఆమె ధ్వజమెత్తారు. రూపా ముద్గల్ మతి స్థిమితం కోల్పోయిందని రోహిణి మండిపడ్డారు. రూపా ఎప్పుడూ వార్తల్లో ఉండాలనే తపనతో ఈ విధంగా వ్యవహరిస్తోందన్నారు. ఆమె మానసిక రోగానికి చికిత్స తీసుకోవాలని సెటైర్ వేశారు రోహిణి. దీంతో పాటు కోర్టును ఆశ్రయించారు.

# అందుబాటులో లేని కాళేశ్వరం

మొదటి పేజీ తరువాయి..

ఉన్నతాధికారులతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ ఏడాది కొత్త ఆయకట్టుకు సాగునీరు అందించే ప్రాజెక్టుల విషయంలో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు. ఏడాది చివర నాటికి కొత్తగా 4.5 నుంచి ఐదు లక్షల ఎకరాలకు నీరందించే విదంగా ప్రాజెక్టుల పనులు వేగవంతం చేస్తున్నట్లు అధికారులు వివరించారు. ఇపుడు అవసరమైన నిధులు వ్యయం చేసి కొత్త ఆయకట్టు సృష్టించాలని ఈ సందర్భంగా అధికారులను మంత్రి ఉత్తమ్ ఆదేశించారు. కొత్తగా ప్రాజెక్టులలో నీరందించే విషయంలో అడ్డంకులన్నీ అధిగమించి సకాలంలో నీరందించాలని సూచించారు.

రాబోయే జూన్ నాటికి కొత్త ఆయకట్టు ఇచ్చే ప్రాజెక్టులు, ఏడాది చివర నాటికి కొత్త ఆయకట్టు ఇచ్చే ప్రాజెక్టులపై పనులు వేగవంతం చేయాలని సూచించారు. కృష్ణా, గోదావరి బేసిన్ లలో సుమారు 18 ప్రాజెక్టులలో పలు ప్యాకేజీల కింద ఈ ఏడాది చివర నాటికి నీరందిస్తామన్నారు. రాబోయే ఐదేండ్లలో ఏ ప్రాజెక్టులలో కొత్త ఆయకట్టు ఎంత ఇస్తున్నామో సమాచారం సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశించారు. కొత్త ఆయకట్టుకు నీరు ఇచ్చే విషయంలో ఉన్న ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. కొత్త ఆయకట్టుకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలన్నారు. చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు మంథని నియోజకవర్గానికి నీరందించే పనులు చేపట్టాలని మంత్రి సూచించారు.

రాబోయే వేసవి కాలంలో రాష్ట్రంలో చెరువుల పూడిక కార్యక్రమాలు, జంగిల్ కటింగ్ చేపట్టాలన్నారు. యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టి వర్షాకాలంలోపు అన్ని చెరువుల పనులు పూర్తి చేయాలన్నారు. ఐడీసీ పరిధిలోని అన్ని చిన్న ఎత్తిపోతల పథకాలు పూర్తిస్థాయిలో పని చేసే విధంగా చర్యలు చేపట్టాన్నారు. ముఖ్యమంత్రి ఆలోచన మేరకు కోయినా ప్రాజెక్టు నుంచి వంద టీఎంసీల నీరు మనకు ఇవ్వాలని కోరుతున్నామని తెలిపారు. మహారాష్ట్రకు ఈ ప్రాజెక్టు ద్వారా వచ్చే విద్యుత్ ఉత్పత్తికి సంబందించిన వ్యయం అందిస్తామని సూచించామని తెలిపారు.


# రాష్ట్ర పాలన ఢిల్లీ నుంచే..

మొదటి పేజీ తరువాయి..

అంశంలో అవినీతిని బయట పెడతామని కేసీఆర్ ప్రకటించారని అన్నారు. పదేళ్ల కేసీఆర్ పరిపాలనలో గత కాంగ్రెస్ పాలనపై ఎలాంటి విచారణ చేపట్టలేదని అన్నారు. ప్రస్తుతం రేవంత్ రెడ్డి వ్యవహారం కేసీఆర్ తరహాలోనే కనిపిస్తోందని కీలక వ్యాఖ్యలు చేశారు. అధికారంలోకి వచ్చాక కెసిఆర్ పాలనపై విచారణ చేపడతామని చెప్పిన కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి నెల రోజులైనా ఎలాంటి విచారణకు ఆదేశించలేదన్నారు. ఒకే నెలలో సీఎం రేవంత్ రెడ్డి ఆరు సార్లు ఢిల్లీకి వెళ్ళారని, రాష్ట్ర పాలన మొత్తం ఢిల్లీ నుంచే కొనసాగుతోందని సంచలన వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ మ్ హౌస్ నుంచి పరిపాలన చేస్తే రేవంత్ ఢిల్లీ నుంచి పాలన కొనసాగిస్తున్నారు అంటూ మండిపడ్డారు.లక్షల్లో రేషన్ కార్డులను తొలగించాలానే ప్రయత్నాలు ఈ ప్రభుత్వంలో జరుగుతున్నాయన్నారు. ఆర్టీసీలో ఉచిత ప్రయాణంలో బస్సులు రాక, బస్సులు లేక మహిళలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక్క రేషన్ కార్డ్ తొలిగించిన ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఉచిత ప్రయాణం హామికి ప్రభుత్వం దగ్గర స్పష్టమైన ప్రణాళిక లేదన్నారు. రాష్ట్రంలో 850 కి పైన గ్రామాలకు బస్సు సౌకర్యం లేదు.. అధికారులు ఇలాంటి వాటి మీద దృష్టి పెట్టడం లేదని తెలిపారు. బస్సులు లేక గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు, విద్యార్థినిలు అనేక ఇబ్బందులు పడు తున్నారని అన్నారు. 15000 కోట్ల అప్పు కోసం మొదటి నెలలోనే రేవంత్ ప్రభుత్వం పాకులాడిందని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మెరుగుపడేందుకు ప్రభుత్వం ఎలాంటి చర్యలు చెపట్టడం లేదని మండిపడ్డారు. బీజేపీకి బీఅర్ఎస్ బీటీమ్ కాదని కేటీఆర్ చెబుతున్నారని, కాంగ్రెస్, బీఅర్ఎస్ ఒక్కటే అనడానికి కేటీఆర్ మాటలే నిదర్శన మన్నారు. కేసీఆర్ బాటలోనే రేవంత్ నడుస్తున్నారని ఆరోపించారు. ఆరు గ్యారెంటీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యిందన్నారు.

# అయోధ్యలో భద్రత కట్టుదిట్టం

మొదటి పేజీ తరువాయి..



ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో ప్రముఖులు, భక్తులు అయోధ్యకు చేరుకోనున్నారు. ఉత్తర్‌ప్రదేశ్ పోలీసులు ఆలయం పరిసర ప్రాంతాల చుట్టూ డ్రోన్లు, 10 వేలకు పైగా సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేశారు. ఎటువంటి అవాంఛనీయ సంఘ టనలు జరగకుండా పోలీసులు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నారు. సమీపంలో ఏదైనా అనధికార డ్రోను కనిపిస్తే వెంటనే స్పందించేలా యాంటీ - డ్రోన్ వ్యవస్థను కూడా ఏర్పాటు చేస్తున్నట్లు భద్రతాధికారి ఎస్పీ గౌరవ్ బంస్ వాల్ తెలిపారు. ప్రపంచంలో ఉన్న అత్యాధునిక సాంకేతిక పరికరాలను పోలీసులకు అందుబాటులో ఉంచుతున్నట్లు శాంతిభద్రతల డీజీ ప్రశాంత్ కుమార్ ప్రకటించారు. అయోధ్యకు వచ్చే మార్గాల్లో చాలా ప్రదేశాలు ఆక్రమణలకు గురయ్యాయని తెలిపారు. వాటిని తొలగించి శుభ్రం చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. ఎప్పటికప్పుడు ట్రాఫిక్ సూచ నలు ప్రజలకు తెలియజేస్తామని తెలిపారు. రైల్వేస్టేషను, బస్ స్టేషన్లలో అదనపు బలగాల పహారా ఉంటుందని డీజీ ప్రశాంత్ కుమార్ ప్రకటించారు.

# ఇండియా కూటమి ఛైర్మన్‌గా ఖర్గే

మొదటి పేజీ తరువాయి..

గతంలో పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ప్రధానమంత్రి పదవికి మల్లికార్జున ఖర్గే పేరును ప్రతిపాదించారు. ఆ ప్రతి పాదనకు ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత, ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ మద్దతు ఇచ్చారు. ఇక, ఈ సమావేశానికి ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్, ఆయన కుమారుడు తేజస్వీ యాదవ్, ఎన్సీపీ అధినేత శరద్ పవార్, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌తో పాటు పలువురు నేతలు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సమావేశానికి టీఎంసి అధినేత్రి మమతా బెనర్జీ, ఉద్ధవ్ ఠాక్రే, సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ హాజరు కాలేదు. బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ ఇండియా అలయన్స్ కన్వీనర్‌గా ఉండటానికి నిరాకరించారు. ఇండియా కూటమి కన్వీనర్ పదవిని చేపట్టానికి బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ నిరాకరించారు. కూటమి నేతల సమావేశంలో నితీష్ కుమార్ పేరును కాంగ్రెస్ నేతలు ప్రతిపాదించారు. అయితే ఆ పదవిపై తనకు ఆసక్తి లేదని, క్షేత్రస్థాయిలో ఇండియా కూటమిని బలోపేతం చేయడమే లక్ష్యమని ప్రకటించారు నితీష్‌కుమార్.

కాంగ్రెస్ ఆ పదవిని చేపట్టాలని సూచించారు. వాస్తవానికి రాహుల్‌గాంధీ జనవరి 14 నుంచి చేపట్టబోయే భారత్ జోడో న్యాయ్‌యాత్రకు హాజరుకావాలని మిత్రపక్షాలను ఆహ్వానించేందుకే ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. కాంగ్రెస్ భారత్ జోడో న్యాయ్ యాత్రపై కూడా సమావేశంలో చర్చించారు. మణిపూర్‌లో జనవరి 14 నుంచి ప్రారంభమయ్యే భారత్ జోడో న్యాయ్ యాత్రలో కూటమి పార్టీల భాగస్వామ్యంపై కూడా సమావేశంలో చర్చిస్తామని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేష్ అంతకుముందు ట్వీట్ చేశారు. అలాగే, కూటమి సమన్వయకర్తను చేయడం, సీట్ల పంపకం సహా పలు అంశాలపై చర్చించేందుకు భారత కూటమి సమావేశాన్ని పిలిచారు. విపక్ష కూటమి నేతలు కూడా ఈ అంశాలపై చర్చించారు. ఈ సమయంలో నితీష్ సమన్వయకర్తగా ఉండటానికి నిరాకరించారు. ఈ సమావేశానికి మమతా బెనర్జీ హాజరుకాలేదు. సభకు సంబంధించిన సమాచారం ఆలస్యంగా వచ్చిందని, ఇప్పటికే చాలా కార్యక్రమాలు పెట్టుకున్నారని టీఎంసీ పార్టీ వర్గాలు తెలిపాయి. అటువంటి పరిస్థితిలో, ఆమె ప్రతిపక్ష కూటమి సమావేశానికి హాజరుకాదు. ఇది కాకుండా, మహారాష్ట్ర మాజీ సీఎం ఉద్ధవ్ ఠాక్రే కూడా వర్చువల్ మీటింగ్‌లో చేరలేదు.

# నేడు భారత్ న్యాయయాత్ర ప్రారంభం

మొదటి పేజీ తరువాయి..

నామినేటెడ్ పదవులకు నాయకుల ఎంపిక చేయడం కీలకం కావడంతో వీటిపై కసరత్తు చేశారు. ఈ నాలుగింటిలో ఒకటి ఓసీ, ఒకటి బీసీ, ఒకటి మైనారిటీ, ఒకటి ఎస్సీకి ఇచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇందులో ఎమ్మెల్సీ పదవులను ఆశిస్తున్న ఓసీలల్లో తెలంగాణ జనసమితి అధ్యక్షుడు కోదండరాం, ప్రోటోకాల్ ఛైర్మన్ వేణుగోపాల్ రావు, మాజీ మంత్రి చిన్నారెడ్డి, పటేల్ రమేశ్?రెడ్డి, బీసీల్లో పీసీసీ వర్కింగ్ ప్రసిడెంట్ మహేశ్?కుమార్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే, మాజీ విప్ ఈరావత్రి అనిల్ కుమార్, మైనారిటీల్లో మస్కతి డైరీ సంస్థ అధినేత మస్కతి, విద్యాసంస్థల అధినేత జాఫర్ జావిద్, మైనారిటీ సెల్ జాతీయ కార్యదర్శి ఫయూమ్ ఖురేషి, మహబూబ్?నగర్ మాజీ డీసీసీ అధ్యక్షుడు ఒబుదుల్లా కొత్వాల్, కుసురపు పాసాలు, ఎస్సీకు ఇవ్వాల్సి వస్తే అద్దంకి దయాకర్ ఆశిస్తున్నారు. వీరిలోనే ఎంపిక చేస్తారా? లేక కొత్తవారు తెరపైకి వస్తారా? అనేది వేచి చూడాలి. రేపు మణిపూర్‌లో న్యాయయాత్ర ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న తర్వాత అదే రోజు ఢిల్లీ చేరుకుని మంత్రి శ్రీధర్‌బాబు, అధికారుల బృందంతో కలిసి దావోస్ వెళ్తారు. 15, 16, 17, 18 తేదీలల్లో అక్కడ జరిగే కార్యక్రమాలల్లో పాల్గొని పెట్టుబడులను ఆకర్షించేందుకు చొరవ చూపుతారు. ఆ తర్వాత లండన్ వెళ్తారు. అక్కడ ఒకరోజుండి ఈ నెల 20వ తేదీన తిరిగి వస్తారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

# సార్వత్రిక ఎన్నికలపైనే నజర్..!

మొదటి పేజీ తరువాయి..

నియోజకవర్గాల వారీగా సమీక్షా సమావేశం నిర్వహిస్తున్న బీఆర్ఎస్, ఇతర రాష్ట్రాలలో పోటీ గురించి మాత్రం మాట మాట్లాడటం లేదు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు 2022, 2023 సంవత్సరాల్లో మహారాష్ట్రపై ఫోకస్ పెట్టింది బీఆర్ఎస్. నాగ్‌పూర్, సోలాపూర్, నాందేడ్ ప్రాంతాల్లో పార్టీ కమిటీలు ఏర్పాటు చేసి కార్యాలయాలు కూడా ప్రారంభించింది. నాలుగు బహిరంగ సభలు కూడా పెట్టారు. ఇటు ఆంధ్రప్రదేశ్‌లోనూ తోట చంద్రశేఖర్‌ను రాష్ట్ర అధ్యక్షునిగా నియమించి పార్టీని అక్కడ కూడా ముందుకు తీసుకెళ్లే ప్రయత్నం చేశారు. మధ్యప్రదేశ్, కర్ణాటకలోనూ పార్టీని విస్తరించేందుకు ప్లాన్ చేశారు. జాతీయ పార్టీగా అవతరింప చేసేందుకు ఢిల్లీలోనూ సొంత కార్యాలయాన్ని నిర్మించారు. కానీ రాష్ట్రంలోనే అధికారం కోల్పోయిన పరిస్థితుల్లో పూర్తి ఫోకస్ తెలంగాణలోనే పెట్టాలని బీఆర్ఎస్ అధి నాయకత్వం ఇప్పుడు భావిస్తున్నట్లుగా తెలుస్తోంది. అందుకే మహారాష్ట్ర నుంచి కొంతమంది నేతలు తెలంగాణ భవన్‌కు వచ్చి వెళ్తున్న వారికి ఎలాంటి హామీ అధినేత నుంచి లభించడం లేదట. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న బీఆర్ఎస్ నేతలు, ఒక్కొక్కరుగా టీడీపీ కండువా కప్పుకుంటున్నారట. ఎన్నికల దగ్గర పడుతున్న కొద్ది అక్కడక్కడా ఉన్న ఇతర రాష్ట్ర కమిటీలు పోటీకి దూరంగా ఉంటే పార్టీలో కొనసాగుతారా లేదా అనేది తెలియని పరిస్థితి నెలకొంది. నిజానికి ఇతర రాష్ట్రాల్లో పోటీపై అధినేత కేసీఆర్ కూడా ఎలాంటి సూచనలు ఇవ్వలేదని తెలుస్తోంది. గతంలో చేసిన ప్రయత్నాన్ని మధ్యలో వదిలేసినట్లేనా.. లేక ఇప్పుడు అధికారానికి దూరంగా ఉన్నారు కాబట్టి మొదట తెలంగాణపైనే పూర్తిగా ఫోకస్ పెట్టాలని భావిస్తున్నారా..? పార్లమెంటు ఎన్నికల తర్వాత స్థానిక సంస్థల ఎన్నికల నుంచి అసెంబ్లీ ఎన్నికల వరకు ఆయా రాష్ట్రాల్లో యాక్టివ్ అవుతారా అనేది చూడాలి..!

# బీసీలకు న్యాయం జరగడం లేదు

## రావాల్సిన వాటా, రావాల్సిన రిజర్వేషన్ రావడం లేదు

### జస్టిస్ ఈశ్వరయ్య కీలక వ్యాఖ్యలు

హైదరాబాద్,జనవరి13(వెలుతురు): దేశవ్యాప్తంగా ఉన్న బీసీ ఫెడరేషన్, బీసీ సంఘాల నాయకులు ఢిల్లీలో రాహుల్ గాంధీనీ కలిశామని తెలిపారు జస్టిస్ ఈశ్వరయ్య. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బీజేపీ జాతీయ జన గణన చేయటం లేదు.. ఎలాంటి ఎంక్వయిరీ చేయకుండా అగ్రకులాలకు 10% రిజర్వేషన్లు కేటాయించిందని మండిపడ్డారు. అన్ని ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు చేస్తా ఉందని, మండల కమిషన్ సిఫార్సులను పట్టించుకోవడం లేదన్నారు. రామాలయం పేరుతో ఇంటింటికి అక్షింతలు పెడుతున్నారు తప్ప కుల జనగణ చేపట్టడం లేదని, బీసీలకు రావాల్సిన వాటా , రావాల్సిన రిజర్వేషన్ రావడం లేదన్నారు ఈశ్వరయ్య. ఇండియాకుటమిలో ఒక్క రాహుల్ గాంధీ తప్ప బీసీ జన గణను ఎవరు మాట్లాడటం లేదని, ఇండియా కూటమికి కి బిసి ఫెడరేషన్, బీసీ సంఘాలు మద్దతు ఇస్తామని ఆయన వెల్లడించారు. భారత్ జూడో న్యాయయాత్రకు మద్దతు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నామని ఆయన పేర్కొన్నారు. అంతేకాకుండా.. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది



అక్కడ బీసీ జనగణ చేపట్టాలని కోరారు. తెలంగాణలో బీసీ జనగణ చేపటడం వల్ల దేశవ్యాప్తంగా ఉన్న బీసీ జనాలు కాంగ్రెస్ నమ్ముతారని, పొలిటికల్ పవర్ వస్తేనే అన్ని సమస్యలకు పరిష్కారం దొరుకుతుందన్నారు. అనంతరం మాజీ ఎంపీ మధు యాష్కీ గౌడ్ మాట్లాడుతూ.. జస్టిస్ ఈశ్వరయ్య ఆధ్వర్యంలో బీసీ ఫెడరేషన్ తరపున అన్ని రాష్ట్రాల నుంచి రాహుల్ గాంధీని కలిసామన్నారు. బీసీ జనగణ జరపాలని రాహుల్ గాంధీ గారు పార్లమెంట్లో చెప్పారని, మొట్టమొదటిసారి బీసీ ఫెడరేషన్ ఒక రాజకీయ పార్టీకి మద్దతు ఇస్తా ఉందన్నారు. ఇండియాకుటమికి దేశవ్యాప్తంగా ఉన్న బిసి ఫెడరేషన్ మద్దతు ఇవ్వాలని నిర్ణయం తీసు కుందన్నారు.

# పల్లెకు సంక్రాంతి కళ..

మొదటి పేజీ తరువాయి..


టికెట్లు బుక్ చేసుకునే పరిస్థితి లేదు. దీంతో సంక్రాంతికి సొంతూరుకు వెళ్లడమెలా అని ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారు. సికింద్రాబాద్ తోపాటు కాచిగూడ, నాంపల్లి స్టేషన్లు సంక్రాంతికి ఊళ్లకు వెళ్లే తెలుగు రాష్ట్రాల ప్రయాణికులతో కిటకిటలాడుతున్నాయి.

**అధిక ఛార్జీలు వసూలు చేస్తే చర్యలు:** హెచ్చరించిన జిల్లా అధికారులు

సంక్రాంతి పండుగలకు దూరప్రాంతాల ప్రయాణికుల నుంచి అధిక ధరలు వసూలు చేయకుండా సహకరించాలని అధికారులు ప్రైవేట్ బస్సు ట్రావెల్స్ ఏజెంట్లను కోరారు. సంక్రాంతి రద్దీని చూపి ప్రైవేట్ బస్సు ట్రావెల్ ఆపరేటర్లు అధిక ధరలు వసూలు చేస్తున్నారని ప్రజల నుంచి విమర్శలు వస్తున్నాయన్నారు. ముఖ్యంగా 14,15 16, 17 తేదీల్లో ప్రయాణికుల రాకపోకలు అధికంగా ఉంటాయన్నారు. రద్దీని సాకుగా చూపి అధిక ధరలు వసూలు చేసినా, అనుమతిలేని, కండీషన్‌లో లేని వాహనాలు నడిపినా, ఎక్కువ చార్జీలు వసూలు చేసినా మోటర్ వెహికల్ యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. రవాణా శాఖ తరఫున ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్స్ ఏర్పాటు చేసి ప్రధాన కూడళ్లయిన



పొట్టిపాడు టోల్‌ప్లాజా, కీసర టోల్ ప్లాజా, వారధి, గరికపాడు చెక్‌పోస్ట్ వద్ద గట్టి నిఘా ఉంచి నిబంధనలు ఉల్లంఘించే బస్సులపై కేసులు నమోదు చేస్తామన్నారు.





అండమాన్ నికోబార్... 300 దీవుల సమూహం! ఇంతకు ముందు అందులోని 29 దీవుల సందర్శనకు అనుమతి లేదు ఆ దీవులు ఎలా ఉంటాయోనన్న సందర్శకుల ఆరాటం ఇప్పుడు తీరబోతోంది అయితే ఈలోగానే వాటిలో ప్రవేశంపై పెద్ద దుమారం...ప్రకృతి సౌందర్యాన్ని తనలో నింపుకొని ప్రశాంతతకు చిరునామా అయిన ఈ దీవుల్లో చిన్న అలజడి రేగింది. వివాదం చెలరేగింది. ఇప్పుడీ దీవులు వార్తల్లోకి ఎక్కాయి. నిజానికి ఆ 29 దీవులే కాదు... అండమాన్ నికోబార్ దీవుల్లో చూడచక్కని ప్రదేశాలు ఎన్నో ఉన్నాయి. వాటిలో కొన్ని...

## భూలోక స్వర్గం...

# అండమాన్ నికోబార్ దీవులు

### స్వేచ్ఛకు సంకెళ్లేసిన చోట!

చాలా ఏళ్ల క్రితం మలయాళ నటుడు మోహన్‌లాల్ నటించిన 'కాలాపానీ' సినిమా గుర్తుండే ఉంటుంది. ఓ కారాగారంలో స్వాతంత్ర్య సమరయోధులను బంధించి ఆంగ్లేయులు నానా చిత్రహింసలు పెడతారు. పోర్ట్‌బ్లెయిర్‌లోని 'సెల్యులార్ జైల్'లో అప్పట్లో జరిగిన అరాచకాలనే ఈ సినిమాలో కళ్లకు కట్టినట్లు చూపించారు. పైఎత్తు నుంచి చూస్తే సైకిల్ చక్రం ఆకారంలో కనిపించేలా ఈ జైలును డిజైన్ చేశారు. ఇంత భారీ జైలును నిర్మించడానికి ఆంగ్లేయులకు ఏకంగా పదేళ్లు పట్టింది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన చాలా ఏళ్ల తర్వాత రెండు భవనాలు కూలిపోవడంతో ఈ కారాగారాన్ని మూసివేశారు. 1979లో కేంద్ర ప్రభుత్వం ఈ జైలును మ్యూజియంగా మార్చింది.

### ఎన్నెన్నో వర్ణాలు!

ఎన్నో రంగురంగుల పువ్వుల్లాంటి పక్షులు ఏకమై చేసే కిలకిలారావాలు, మరోవైపు పచ్చదనం పరుచుకొని అరణ్యాలను తనలో ఇముడ్చుకున్న పర్వతాలు... ఇదంతా చిడియా టపు దీవి గురించి పదాల్లో బంధించడానికి చెప్పే చిన్న ప్రయత్నం మాత్రమే. ఇక్కడ మొత్తం 46 రకాల పక్షి జాతులు చేసే సందడి అంతా ఇంతా కాదు. ఈ ప్రాంతంలో చూడదగ్గ ఆకర్షణ చిడియా టపు బయొలాజికల్ పార్క్.

**ఎలా వెళ్లాలి:**

పోర్ట్ బ్లెయిర్ నుంచి 25 కి.మీ దూరంలో ఉంది. రోడ్డు మార్గంలో వెళ్లచ్చు.

### ఆనందంతో మనసు లాక్ కావాల్సిందే!

ఏనుగులతో కలిసి సముద్రంలో ఈత కొట్టాలని ఉందా? ఆసియాలోనే చూడచక్కని సాగరతీరంగా పేరొందిన దీవుల్లో జలకాలాడాలని ఉందా? అయితే అందుకు హ్యావ్‌లాక్ దీవులు సిద్ధంగా ఉన్నాయి. ప్రకృతిని తనివితీరా ఆస్వాదించాలనుకునేవారికి ఇవి సరైన ఆప్షన్. అక్కడ బాగా డిమాండ్ ఉన్న బీచ్‌లలో రాధానగర్ బీచ్ ఒకటి. అక్కడ ఏనుగులపై సవారీ కూడా చేయవచ్చు.

**ఇంకా చూడదగ్గవి:**

నీల్ ఐలాండ్, బ్యారెన్ ఐలాండ్, కాలా పథర్ బీచ్.

**ఎలా వెళ్లాలి:**

ప్రతి రోజు కోల్‌కతా, ఢిల్లీ, చెన్నైల నుంచి అండమాన్ నికోబార్ దీవుల రాజధాని పోర్ట్‌బ్లెయిర్‌కు విమాన సర్వీసులు అందుబాటులో ఉంటాయి. పోర్ట్‌బ్లెయిర్‌కు అంతర్జాతీయ విమానసర్వీసులు లేవు. ఎవరైనా సరే, భారత్‌లో దిగి, వెళ్లాల్సిందే. పోర్ట్‌బ్లెయిర్ నుంచి హ్యావ్‌లాక్ దీవులకు బోటులో చేరుకోవాలి. ప్రైవేటు సర్వీసులే కాదు ప్రభుత్వం కూడా ఈ బోట్లు నడుపుతోంది.

### పాత జైలు... చెరగని జ్ఞాపకాలు!

బ్రిటిషువారు మన దేశాన్ని నెమ్మదిగా ఆక్రమించుకుంటున్న కాలమది. 1789లో బ్లెయిర్ అనే లెఫ్టినెంట్ 'వైపర్' అనే ఓడలో ఈ దీవిని చేరుకొన్నాడు. సముద్రపు దొంగలతో పోరాడటానికి అతను ఎంచుకున్న దీవుల్లో ఇది కూడా ఒకటి. ఆ తర్వాత కాలక్రమంలో యుద్ధఖైదీలను, నేరస్థులను బంధించడానికి ఆంగ్లేయులు మొదట ఈ దీవినే ఎంచుకున్నారు. ఆ తర్వాత కొంతకాలానికి పోర్ట్‌బ్లెయిర్ సమీపంలోనే 'సెల్యులార్ జైల్' ను నిర్మించి, ఖైదీలను అక్కడికి తరలించడంతో ఇది 'ఓల్డ్ జైల్'గా చరిత్రలోకి ఎక్కింది. బ్లెయిర్ ప్రయాణించిన ఓడ పేరునే ఈ దీవికి పెట్టడం విశేషం.

**ఎలా వెళ్లాలి:** పోర్ట్ బ్లెయిర్ నుంచి వైపర్ దీవికి ఫెర్రీ సర్వీసులు ఉన్నాయి

### దెయ్యాల దిబ్బ

ఆ దీవి జనసంచారం లేకుండా నిశబ్దంగా ఉంటుంది. అక్కడికి వెళితే ఆనాటి ఆనవాళ్లు పలకరిస్తాయి. చరిత్రను వివరిస్తాయి. ఒకప్పుడు బ్రిటిష్ పాలనలో పాలనా పరంగా ఎంతో గుర్తింపును సొంతం చేసుకుంది. రెండో ప్రపంచ యుద్ధ సమయంలో జపాన్ దీవిని తన యుద్ధ స్థావరంగా మార్చుకుంది. శత్రువుల బారిన పడకుండా అనేక బంకర్లనూ నిర్మించింది. అక్కడికి వెళితే ఇవి కూడా చూడొచ్చు. ఎవరూ నివాసం ఉండరు కాబట్టి 'దెయ్యాల దిబ్బ' అని కూడా పిలుస్తారు.



**ఎలా వెళ్లాలి:** అండమాన్‌లోని రాజీవ్‌గాంధీ వాటర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ నుంచి ఫెర్రీలో 15 నిమిషాలు ప్రయాణిస్తే చాలు.

**చూడదగ్గవి:** దీని దగ్గర్లోనే మౌంట్ హరియత్ జాతీయ పార్క్ ఉంది.

అడవుల్లోకి వెళ్లాలనుకున్నవారు ముందుగా అటవీ అధికారులను సంప్రతించి, అనుమతి తీసుకోవాలి.

### సాహసం చేయరా డింభకా!

1859లో బ్రిటీషువారికీ, స్థానికులకూ యుద్ధం జరిగింది. ఆ ప్రదేశంలోనే ఈ వాటర్ కాంప్లెక్స్‌ను నిర్మించారు. ఒక్కసారి అండమాన్ వెళ్లినవారు తప్పనిసరిగా సందర్శించాలన్న ప్రదేశాల్లో రాజీవ్‌గాంధీ వాటర్ కాంప్లెక్స్ ఒకటి. వాటర్ స్కీయింగ్, ప్యాడిల్ బోట్స్.... ఇలా రకరకాల సాహస క్రీడల్లో మునిగి తేలాలనుకునే వారికి ఇది బెస్ట్ చాయిస్!

ఎలా వెళ్లాలి: వారంలో అన్ని రోజులూ తెరిచి ఉండే ఈ వాటర్ కాంప్లెక్స్‌కు వెళ్లాలంటే సెంట్రల్ పోర్ట్ బ్లెయిర్ నుంచి రోడ్డు మార్గంలో 30 నిమిషాల ప్రయాణించాలి.

### ఆనాటి ఆనవాళ్లు... ఈనాటి గుర్తులు

అండమాన్ ప్రజలు, వారి చరిత్ర ఏమిటి? మన వాళ్లకే అంతగా తెలీదు. ఇక విదేశీయులకు అంత అవగాహన ఎందుకు ఉంటుంది? రకరకాల తెగల మనుషులు, అడవుల్లో తిరుగాడే జంతువులు, సముద్ర గర్భంలోని జీవజాతులు... ఇలా అండమాన్ చారిత్రక, భౌగోళిక సమాచారాన్ని చెప్పడానికి పోర్ట్ బ్లెయిర్‌లోనే ఓ మ్యూజియం ఉంది. దీని పేరు 'సముద్రికా నేవల్ మ్యూజియం'. భారత నావికాదళం ఈ మ్యూజియంను ఏర్పాటు చేసింది. ఇక్కడి అక్వేరియంలో రకరకాల సముద్ర జీవులను చూసే అవకాశం ఉంది. కొన్నాళ్ల క్రితం ఓ తిమింగలం పిల్ల ఒడ్డుకు కొట్టుకొని వచ్చింది. అప్పటికే చనిపోయి ఉంది. అది చాలా భారీ పరిణామంలో ఉండడంతో దీని కళేబరాన్ని భద్రపరిచి, సందర్శనకు ఉంచారు.

### ఆ 29 దీవులే ఎందుకు?

తరతరాల సంస్కృతి, అస్తిత్వం కాపాడుకోవడానికి నిత్యం ఎక్కడో చోట సంఘర్షణ జరుగుతూనే ఉంటుంది. అండమాన్ నికోబార్ లలో 29 దీవుల పరిస్థితి ఇంతే. ఇప్పటికీ అక్కడ నివసిస్తున్న తెగల ప్రజలతో ప్రపంచానికి సంబంధం ఉండదు. బయటివారిని అడుగుపెట్టనివ్వరు. వారి లోకం వారిది. ఆ తెగల ప్రజలు తమ ప్రపంచాన్ని తామే ఆవిష్కరించుకొని జీవిస్తున్నారు. అందుకే భారత ప్రభుత్వం కూడా అసాధారణ పరిస్థితులను మినహాయిస్తే తప్ప అక్కడికి ఎవరినీ పంపడానికి ఒప్పుకోదు. అధికారులు కూడా ఆ దీవుల్లోకి వెళ్లే సాహసం చేయరు. 1963లో జారీ చేసిన ఆదేశాల్లో 'రిస్ట్రిక్టెడ్ ఏరియా పర్మిట్' ద్వారా ఈ 29 దీవుల్లో విదేశీయుల ప్రవేశాన్ని ప్రభుత్వం నిషేధించింది. ఒకవేళ వెళ్లాలనుకుంటే అక్కడి ప్రభుత్వం అనుమతి తీసుకోవాల్సిందే.

2022వ సంవత్సరం వరకూ ఈ ఆదేశాలు అమల్లో ఉంటాయి. కానీ హఠాత్తుగా వీటిని రద్దు చేసి, పర్యాటక అభివృద్ధి పేరుతో కొత్త విధానాలను అమలు చేయడం విమర్శలకు తావిస్తోంది. కొంత కాలం క్రితం ఈ 29 దీవుల్లో నార్త్ సెంటినల్ దీవికి సంబంధించిన వీడియో ఒకటి అంతర్జాలంలో హల్‌చల్ చేసింది. అక్కడికి ప్రవేశించడానికి ప్రయత్నించిన కొంత మందిని అక్కడి ప్రజలు దాడి చేయడం స్పష్టంగా ఆ వీడియోలో రికార్డ్ అయింది. ఇలాంటి నిర్ణయాన్ని తీసుకునేటప్పుడు పర్యాటకుల క్షేమాన్ని, అక్కడి ప్రజల జీవన విధానాన్ని దృష్టిలో పెట్టుకోవాలి అని పర్యావరణ, జీవపరిరక్షణ వాదులు సూచిస్తున్నారు.

# ఇలా రెడీ అవ్వండి!

**టూర్ సాఫీగా, సుఖంగా సాగిపోతేనే ఆ ఆనందం నాలుగు కాలాలు నిలిచి ఉంటుంది. మధ్యలో ఏవైనా ఇబ్బందులు ఏర్పడితే చేదు జ్ఞాపకంగా మిగిలిపోతుంది. ముందుగా ప్లాన్ చేసుకుంటే చిన్న చిన్న ఇబ్బందులు వచ్చినా అధిగమించవచ్చు. దానికోసం ఈ చిట్కాలు...**

- ప్రయాణంలో కొన్నిసార్లు అనుకోని ఇబ్బందులు తలెత్తుతాయి. అలాంటప్పుడు కలత చెందకండి.
- మనం ఎంత ప్లాన్ చేసుకున్నా కొన్ని విషయాలు మన చేతుల్లో ఉండవనే విషయాన్ని అర్థం
- చేసుకోండి. ప్రయాణాలు చేసేవాళ్లకి ఉండాల్సిన ముఖ్యమైన లక్షణం ఓపిక. అనుకోకుండా ఎదురయ్యే ఇబ్బందులను చూసి ఆందోళన చెందకండి.
- టూర్‌కు బయల్దేరటానికి వారం ముందుగానే అవసరమైన వస్తువుల జాబితాను తయారుచేసుకోండి. ముఖ్యంగా అవసరమైన వస్తువులు ఏవైనా గుర్తుకు రాగానే కాగితం మీద రాసిపెట్టుకోండి.
- ఎలక్ట్రానిక్స్, మందులు, టూత్ బ్రష్, అదనంగా ఒక జత లోదుస్తులను ప్యాక్ చేసుకోండి. దీనివల్ల ఖర్చు తగ్గుతుంది. సమయం ఆదా అవుతుంది.
- కెమెరా బ్యాటరీలను మూడు జతలు అదనంగా తీసుకువెళ్లండి. దీనివల్ల మధ్యలో బ్యాటరీలు డెడ్ అయినా ఇబ్బంది పడకుండా ఫోటోలు తీసుకోవచ్చు.
- పాస్‌పోర్ట్, విమానం టిక్కెట్స్‌లాంటి ముఖ్యమైన కాగితాల జిరాక్స్ కాపీలను విడిగా ఉంచుకోండి. ఒరిజినల్స్ పోయినా సమస్య లేకుండా ప్రయాణం చేయవచ్చు.
- బీచ్ టూర్‌కు వెళుతున్నట్టయితే ఒక స్విమ్‌సూట్‌ను బ్యాగ్‌లో సర్దుకోండి.
- ముందుగానే వెళ్లాల్సిన దారి, ప్రయాణ ఛార్జీల గురించి తెలుసుకోవాలి. ప్లాన్ చేసుకోవటం సులభమవుతుంది.
- మీరు టూర్‌కు వెళ్లే ప్రాంతంలోని స్థానిక భాషలో 'ప్లీజ్', 'థాంక్యూ', 'ఐయాం సారీ' లాంటి మాటలు నేర్చుకోండి. మీతో వాళ్లకు పరిచయం లేకపోయినా వాళ్ల భాషలో పలకరిస్తే సంతోషపడతారు. అవసరం వస్తే ఆదుకుంటారు.



# రండి, పర్యటించండి.. రూ.7 వేలు పొందండి!



ఏదైనా పర్యటక ప్రాంతానికి వెళ్తే చేతి చమురు వదులుతుంది. కానీ, అక్కడ మాత్రం పైసా చెల్లించక్కర్లేదు. పైగా, వాళ్లే మనకు రూ.7 వేలు ఇస్తారు. బాగుంది కదూ ఆఫర్!

"రండి బాబు రండి.. ఒక్క పైసా కూడా ఖర్చు పెట్టకుండా మా ప్రాంతంలో పర్యటించండి. ఉచితంగా బస చేయండి" అని దండోరా వేసి మరీ పిలుస్తున్నారు. అంతే కాదండోయ్.. ఆ ప్రాంతంలో పర్యటిస్తే వారే తిరిగి మీకు 100 డాలర్లు (సుమారు రూ.7వేలు) ఇస్తారట. ఈ ఆఫర్ ఏదో బాగుందే ఓసారి వెళ్లొస్తే పోలే అనుకుంటున్నారా?

అయితే, అమెరికాలోని కాలిఫోర్నియా సమీపంలో గల సాన్ లూయిస్ ఒబిస్పోకు వెళ్లాల్సిందే. ఎస్ఎల్వో (SLO)గా పేరొందిన ఈ ప్రాంతం లాస్ ఏంజిల్స్, సాన్ ఫ్రాన్సిస్కో నగరాలకు మధ్యలో ఉంది. 2011లో జరిగిన 'ది ఓప్రా విన్ఫ్రే షో'లో అమెరికాలోనే అత్యంత సంతోషకరమైన పర్యాటక ప్రాంతంగా ఎస్ఎల్వో గుర్తింపుపొందింది. పర్యటకులను ఆకట్టుకోవడంలో భాగంగా రెండు రాత్రులు అక్కడ బస చేసేవారికి 100 డాలర్లు ఇస్తామని ప్రకటించింది. ఈ అవకాశం జనవరి 1 నుంచి మార్చి 31 వరకు అందుబాటులో ఉంటుంది. ఇందుకు సంబంధించిన అన్నిరకాల ఆధారాలు చూపిస్తేనే ఈ నజరానా ఇస్తారు. మరి ఇంకెందుకు ఆలస్యం.. ఈ మధ్య కాలంలో అమెరికా పర్యటన ఉంటే తప్పకుండా ఈ అవకాశాన్ని తప్పకుండా సద్వినియోగం చేసుకోండి.



## బీజేపీ కార్యకర్తలు దేవాలయాలను శుభ్రం చేయాలి..

**పెనుబల్లి వెలుతురు జనవరి 13:** శనివారం రోజున ఇవి రమేష్ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గారు దేవాలయాలు పరిశుభ్రం చేయాలని కార్యక్రమం తీసుకోవడం జరిగింది. ఈకార్యక్రమాల్లో భాగంగా పెనుబల్లిలోని శ్రీ కోదండ రామాలయాన్ని మొదటగా ఉదయం ఏడు గంటలకు దేవాలయ చైర్మన్ చిట్లూరు సత్యనారాయణ మరియు దేవాలయ పునరుద్ధరణ కమిటీ వేముల కామేశ్వర రావు గారు కార్యక్రమాలలోకి పాల్గొనటానికి వచ్చినటువంటి భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు



బొర్రా నరసింహారావు గోదా శ్రీనివాసరావు అనుమాలు సాంబశివరావు ఆచంట రమేష్ నాయుడు గోవర్ధన్ మరియు మహిళలతోనూ ఆలయాన్ని శుభ్రపరచడం జరిగినది. తదుపరి వివిఎం మంంజర్‌లో గల అభయాంజనేయ స్వామి దేవాలయాన్ని శుభ్రపరిచి మండలంలో గల మిగిలిన దేవాలయాలను కూడా శుభ్రపరిచే కార్యక్రమాన్ని కార్యకర్తలు భక్తులు తీసుకోవాలని కోరడం జరిగినది.

## హైదరాబాద్-విజయవాడ హైవేపై జనసేన ఫ్లెక్సీలు

**హైదరాబాద్,జనవరి13(వెలుతురు):** తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి పండుగ హడావిడి మొదలైంది.. పట్నాన్ని వదిలి పల్లెటూరు బాట పట్టారు ప్రజలు.. ఏడాది ఓసారి వచ్చే పండుగను కుటుంబ సభ్యుల సమక్షంలో.. పుట్టిన ఊరిలో జరుపుకోవడానికి పల్లె బాట పడుతున్నారు.. దీంతో.. హైదరాబాద్ నుంచి విజయవాడకు వెళ్లే రహదారిపై రద్దీ పెరిగింది.. మరోవైపు.. పండుగను పురస్కరించుకుని జనసేన పార్టీ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు, కటౌట్లు ఆసక్తికరంగా మారియి.. హైదరాబాద్-విజయవాడ రహదారిపై పెద్ద ఎత్తున జనసేన ఫ్లెక్సీలు, కటౌట్లు పెట్టింది.. నందిగామ వద్ద జనసేన ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు.. వాటిలో సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతూనే.. వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంపై విమర్శలు చేస్తోంది జనసేన.. ఏపీలో రోడ్లు సరిగా లేవు జాగ్రత్త అంటూ వాహనదారులకు జనసేన సూచనలు చేస్తూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు.. సొంతూరికొచ్చే సంతోషంలో జోరు పెంచొద్దు .. ఏపీ రోడ్లు బ్రేకులు వేస్తాయి.. జాగ్రత్తగా ఇంటికి చేరండంటూ సూచనలు చేస్తూనే.. ఆంధ్రప్రదేశ్‌లోని రోడ్ల పరిస్థితి వివరిస్తూ.. వైసీపీ ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తోంది జనసేన పార్టీ. ఇక, వచ్చే ఎన్నికల్లో కలిసి పోటీ చేయాలని టీడీపీ-జనసేన నిర్ణయానికి రావడం.. ఉమ్మడి కార్యాచరణతో ముందుకు సాగుతోన్న విషయం విదితమే కాగా.. జనసేన ఫ్లెక్సీలో టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఫొటోలను కూడా పొందుపరిచారు.

## బావిలోకి దూసుకెళ్లిన కారు.. ఒకరు మృతి

**పెద్దపల్లి,జనవరి13(వెలుతురు):** ప్రమాదవశాత్తు వ్యవసాయ బావిలోకి కారు దూసుకెళ్లింది. ఈ ఘటనలో ఒకరు మృతి చెందారు. ముగ్గురు క్షేమంగా బయట పడ్డారు. పెద్దపల్లి జిల్లా కేంద్రం శివారులో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అర్ధరాత్రి రెండు గంటల సమయంలో నిమ్మనపల్లి నుంచి పెద్ద కల్వలకు వెళ్తున్న నెక్సా కారు అదుపుతప్పి వ్యవసాయ బావిలోకి దూసుకెళ్ళింది.

ప్రమాదంలో రంగంపల్లికి చెందిన వినీత్ రెడ్డి అనే యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. కారులో ఉన్న గాదె అఖిల్, అనురోహిత్ రెడ్డి, సాయిలు బావిలో నుంచి పైపు ద్వారా బయటికి వచ్చారు. సమాచారం అందుకున్న పెద్దపల్లి ఎస్ఐ మల్లేష్ ఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## చేగుంట శివారులో రోడ్డు ప్రమాదం..

**- ఇద్దరు వలస కూలీలు మృతి**

**చేగుంట,జనవరి13(వెలుతురు):** రోడ్డు దాటడానికి ప్రయత్నిస్తున్న ఇద్దరి యువకులను వేగంగా వస్తున్న కారుడీ కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందారు. ఈ దారుణ ఘటన మెదక్ జిల్లా చేగుంట మండల కేంద్రం శివారులో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. బీహార్ రాష్ట్రానికి చెందిన ఇద్దరు యువకులు స్థానిక పరిశ్రమల్లో పనిచేస్తున్నారు. పరిశ్రమలో విధులు ముగిసిన తర్వాత 44వ నెంబర్ జాతీయ రహదారిపై రోడ్డు దాటుతుండగా కామారెడ్డి వైపు నుండి హైదరాబాద్ వైపు వెళ్తున్న కారు ఢీ కొట్టింది. ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందారు. మృతి చెందిన ఇద్దరు 25 నుండి 30 సంవత్సరాల వయసులోపు వారే ఉన్నారని సమాచారం. మృతుల్లో ఒకరిని షావాజ్(28) గా గుర్తించారు. మరొ యువకుడిని గుర్తించాల్సి ఉంది. చేగుంట పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని పోస్టుమార్టం నిమిత్తం రామాయంపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. ప్రమాద ఘటనపై కేసు నమోదు చేసి.. దర్యాప్తు చేస్తున్నారు.

## రాజేంద్రనగర్‌లోని అత్తాపూర్‌లో విషాదం

**బాలుడి ప్రాణం తీసిన పతంగి**

**హైదరాబాద్,జనవరి13(వెలుతురు):** సంక్రాంతి పండుగ సెలవుల్లో ఓ కుటుంబంలో తీరని విషాద ఛాయలు అలుముకున్నాయి. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్‌లోని అత్తాపూర్‌లో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. విద్యుత్ షాక్‌తో 11 ఏళ్ల బాలుడు తనిష్క్ మృతిచెందాడు. సంక్రాంతి సెలవులు కావడంతో గాలి పటాలు ఎగుర వేయడానికి తన ముగ్గురు స్నేహితుల తో కలిసి మిద్దె మీదకు వెళ్లాడు. ఈ క్రమంలో గాలిపటం విద్యుత్ వైర్లకు తగిలి కరెంట్ షాక్‌తో బాలుడు అక్కడే కుప్పకూలిపోయాడు. తల్లిదండ్రులు హుటాహుటిన తనిష్క్ ను ఆసుపత్రికి తరలించగా.. అప్పటికే మృతిచెందాడని వైద్యులు ధృవీకరించారు.విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. గాలిపటం ఎగురవేసేందుకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని స్థానిక పిల్లలకు సూచించారు. సెలవుల్లో పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలని పోలీసులు తల్లిదండ్రులను హెచ్చరించారు. తమ గారాల పట్టి.. ఇక కనిపించడని తెలిసి తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు.

# చంద్రబాబుతో షర్మిల భేటీ..

**కుమారుడి వివాహానికి ఆహ్వానం**

విజయవాడ,జనవరి13(వెలుతురు): టీడీపీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబును ఏపీ సీఎం వైఎస్ జగన్ సోదరి, కాంగ్రెస్ నేత వైఎస్ షర్మిల కలిశారు. హైదరాబాద్‌లోని చంద్రబాబు నివాసానికి ఆమె వెళ్లారు. తన కుమారుడు రాజారెడ్డి వివాహ ఆహ్వాన పత్రికను అందించారు. పెళ్లికి వచ్చి ఆశీర్వదించాలని చంద్రబాబును కోరారు. చంద్రబాబుతో తన భేటికి ఎలాంటి రాజకీయ ప్రాధాన్యత లేదని షర్మిల స్పష్టం చేశారు. తన కుమారుడు పెళ్లికి చంద్రబాబును పిలించేందుకు మాత్రమే వెళ్లానన్నారు. గతంలో తన కుటుంబంలో పెళ్లిళ్లకు చంద్రబాబును వైఎస్ఆర్ పిలిచారని గుర్తుచేశారు. క్రిస్మస్ సందర్భంగా చంద్రబాబు, లోకేశ్‌కు స్వీట్లు కూడా పంపిన విషయాన్ని ప్రస్తావించారు. ప్రతి విషయాన్ని రాజకీయాలతో ముడిపెట్టవద్దని కోరారు. కేటీఆర్, కవిత, హరీశ్‌రావుకు కూడా స్వీట్లు పంపానని అన్నారు. "రాజకీయం అనేది మా జీవితం కాదు, అది మా వృత్తి. ప్రజా పోరాటంలో భాగంగా విమర్శలు చేసుకుంటాం కానీ.. రాజకీయాల్లో వ్యక్తిగత కక్షలు ఉండకూడదు. స్నేహపూర్వక వాతావరణం ఉండాలి. నాకు ఏ బాధ్యతలు ఇవ్వాలనేది కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఇష్టం. రాహుల్ గాంధీని ప్రధానిగా చేయాలని వైఎస్ఆర్ అనేవారు. రాహుల్ ప్రధాని అయితేనే దేశంలో మతకలహాలు తగ్గుతాయి" అని షర్మిల అన్నారు.



# పోలీసులు అదుపులో మర్రిగూడ చైన్ స్నాచర్

**నల్లగొండ,జనవరి13(వెలుతురు):** నల్లగొండ జిల్లాలో చైన్ స్నాచర్ ఘటన సంచలనం రేపిన విషయం తెలిసిందే. స్కూటీలో ఇద్దరు కలిసి ఓ మహిళ మెడలో ఉన్న బంగారు గొలుసు దొంగలించి అక్కడి నుంచి పరారైన దృష్యాలు సీసీ టీవీలో రికార్డు కావడంతో ఈ వార్త వైరల్ గా మారింది. కొందరు వీరిని పట్టుకునేందుకు ప్రయత్నించగా జోట్ స్పీడ్ లో స్కూటీపై పరారైన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో.. పోలీసులు ఎంట్రీ ఇచ్చారు. బైక్ నెంబర్ సహాయంతో ఫోన్ నెంబర్ ను తెలుసుకుని చాకచక్యంగా వారిని అదుపులో తీసుకుని దొంగతనం చేసింది లవర్స్ కాదని.. నిందితులిద్దరు భార్యభర్తలని గుర్తించారు. నల్లగొండ జిల్లా మర్రిగూడ చైన్స్ స్నాచర్ కు పాల్పడిన వారు ఇద్దరూ భార్య భర్తలుగా గుర్తించారు.

హైదరాబాద్ లోని సంతోష్ నగర్ కు చెందిన వెంకటేష్ గా పోలీసులు గుర్తించారు. దొంగతనం చేసిన బంగారాన్ని తాకట్టు పెట్టి నగదు రూపంలోకి చైన్ స్నాచర్లు మార్చుకున్నట్లు తెలిపారు. నిన్న సునీత అనే మహిళను లిఫ్ట్ పేరుతో కొద్ది దూరం స్కూటీపై ఎక్కించుకొని వెళ్లిన జంట.. సునీత మెడలో ఉన్న ఏడు తులాల మంగళసూత్రాన్ని లాక్కొని పారిపోయారు.

స్థానికులు వెంబడించడంతో.. అక్కడి నుండి హైదరాబాద్ కి పారిపోయారు. సంతోష్ నగర్ వద్ద స్కూటీ పై పారిపోతున్న జంటను పోలీసులు అరెస్ట్ చేశారు. పట్టుబడ్డ ఇద్దరు వెంకటేష్, అతని భార్య గా పోలీసులు గుర్తించారు. వ్యసనాల అలవాటై చోరీలకు పాల్పడుతున్నట్లు పోలీసులు తెలిపారు.

ఘటన జరిగిన తర్వాత.. నిందితులను పట్టుకునేందుకు ప్రత్యేకంగా మూడు బృందాలను ఏర్పాటు చేసిన పోలీసులు గాలింపు ముమ్మరం చేశారు. బండి నెంబర్ ఆధారంగా ఫోన్ నెంబర్ గుర్తించారు. అనంతరం సెల్ ఫోన్ సిగ్నల్ ద్వారా నిందితులను ట్రేస్ చేసిన పోలీసులు నిందితులను అదుపులో తీసుకున్నారు. ఇంకా ఎక్కడైన దొంగతనానికి పాల్పడ్డారా? అనే దానిపై ఆరా తీస్తున్నారు.

# చంద్రబాబు, పవన్ వరుస భేటీలు

**పార్టీల్లోకి పలువురు నేతల చేరికలు!!**

**పండగ తర్వాత ఫస్ట్ లిస్ట్ రిలీజ్ చేసే ఆలోచన**

**విజయవాడ,జనవరి13(వెలుతురు):** మార్పు.. రెండక్షరాలే కానీ ఇప్పుడు ఆ పదం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాల్లో కీలకంగా మారింది. ఆ గట్టున కూడా మార్పు మాట రాజకీయాల్లో కొత్తబాట వేస్తోంది. వైనాట్ 175 టార్గెట్‌గా అధికార వైసీపీ అభ్యర్థుల మార్పు ప్రక్రియ అల్రెడీ పట్టాలెక్కింది. ఇక టీడీపీ -జనసేన మధ్య సర్దుబాటు ఓ కొలిక్కి వచ్చినట్లు కనిపిస్తోంది. పొత్తులో భాగంగా చేర్పు కోసం ఎక్కడెక్కడ మార్పులుంటాయన్న చర్చ మొదలైంది. వాటి సంగతి ఎలా వున్నా.. మార్పే లక్ష్యం..పొత్తే మార్గం అంటూ టీడీపీ-జనసేన ఒక్కటిగా ఒకే వేదికపై వచ్చాయి. ఇప్పటికే 50కి పైగా స్థానాల్లో వైసీపీ అభ్యర్థులను ప్రకటించింది. అటు ప్రచారంలోనూ స్పీడ్ పెంచేలా జనవరి 25 నుంచి రాష్ట్రంలో విస్తృతంగా పర్యటించేలా సీఎం జగన్ షెడ్యూల్ ఫిక్స్ చేసుకున్నారు. ఈ నేపథ్యంలోనే వచ్చే అసెంబ్లీ ఎన్నికలకు తెలుగుదేశం, జనసేన ఉమ్మడి కార్యాచరణ వేగవంతమైంది. ఎన్నికల సమయం దగ్గర పడుతుండటంతో.. మేనిఫెస్టో ఫైనల్ చేయడంతో పాటు అభ్యర్థుల ఎంపికపై కసరత్తు చేస్తోంది. పార్టీల్లోకి పలువురు నేతల చేరికల నేపథ్యంలో చంద్రబాబు, పవన్ వరుసగా భేటీ అవుతున్నారు. తాజాగా మరోసారి వీళ్లిద్దరి భేటీ కాబోతున్నారు. ఎల్లుండి లేదంటే పండగ తర్వాత ఫస్ట్ లిస్ట్ రిలీజ్ చేసే ఆలోచనలో ఉన్నారు చంద్రబాబు. అమరావతిలోని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు నివాసంలో జరిగే భోగి వేడుకల్లో చంద్రబాబుతోపాటు జనసేనా అధ్యక్షులు పవన్ కల్యాణ్ పాల్గొననున్నారు. ఆదివారం ఉదయం 8 గంటలకు మందడంలోని గోల్డెన్ రూల్ స్కూల్‌లో ఈ వేడుకలు జరగనున్నాయి. ఈ సందర్భంగా వినూత్న రీతిలో భోగి పండుగను జరుపుకోవాలని రెండు పార్టీ అధినేతలు భావిస్తున్నారు. ఈ క్రమంలోనే ప్రజా వ్యతిరేక



జీవోలను భోగి మంటల్లో వేసి నేతలు నిరసన వ్యక్తం చేయనున్నట్లు తెలుస్తోంది. మరోవైపు ఈ రాత్రికి చంద్రబాబు నివాసానికి పవన్ వెళ్లనున్నారు. ఈ సందర్భంగా ఇద్దరూ డిన్నర్ మీటింగ్‌లో పాల్గొంటారని పార్టీ వర్గాలు తెలిపాయి. దాదాపు రెండు గంటల సేపు వీరు చర్చలు జరిపే అవకాశం ఉంది. సీట్ల సర్దుబాటుపై ప్రధానంగా వీరు చర్చించనున్నారు. ఎవరు ఎన్ని స్థానాల్లో పోటీ చేయాలి? ఎవరెవరు ఎక్కడెక్కడ పోటీ చేయాలి? అనే విషయంపై చర్చలు జరుపనున్నట్లు సమాచారం. అయితే తెలుగుదేశం పార్టీ తన తొలి జాబితాను సంక్రాంతి రోజున విడుదల చేయాలని భావిస్తున్న తరుణంలో ఈ డిన్నర్ మీటింగ్ ప్రాధాన్యత సంతరించుకుంది. దాదాపు 20 నుంచి 25 మంది అభ్యర్థులతో తొలి జాబితాను విడుదల చేయడానికి టీడీపీ సన్నాహాలు చేస్తోంది. రాష్ట్రంలోని మూడు ప్రాంతాల్లో అన్ని సామాజిక వర్గాలకు సంబంధించి అభ్యర్థులు ఉండేలా ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. ఎటువంటి వివాదాలు లేని, జనసేన కోరుకోని నియోజకవర్గాలను మాత్రమే ఎంపిక చేసి అభ్యర్థులను ప్రకటిస్తారని సమాచారం. కుప్పం నియోజకవర్గం నుంచి చంద్రబాబు నాయుడు, టెక్కలి నుంచి అచ్చెనాయుడు, మంగళగిరి నుంచి నారా లోకేష్ వంటి పేర్లు తొలి జాబితాలో ఉండే అవకాశముందని తెలుస్తోంది. ఇక జనసేనతో సీట్ల సర్దుబాటు, షెడ్యూల్ విడుదలైన తర్వాత ఫిబ్రవరిలో జాబితాలు వెలువడే అవకాశముందని సమాచారం.

# 4% పెరిగిన చమురు ధరలు

**న్యూఢిల్లీ,జనవరి13(వెలుతురు):** పశ్చిమదేశాలు, హౌతీ రెబెల్స్ దాడులు, ప్రతిదాడులతో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మరింత పెరిగాయి. ఎర్ర సముద్రంలో వాణిజ్యనౌకలను హౌతీలు లక్ష్యంగా చేసుకుంటున్న నేపథ్యంలో చమురు సహా అన్ని సరుకుల రవాణాకు తీవ్ర విఘాతం కలిగింది. హౌతీలను నిలువరించే లక్ష్యంతో అమెరికా, బ్రిటన్ యెమెన్‌లో వారి స్థావరాలపై ప్రతి దాడులు చేశాయి. పశ్చిమదేశాల సైనిక చర్యకు ప్రతీకారం తీర్చుకుంటామని ఇరాన్ మద్దతు ఉన్న హౌతీలు హూంకరిస్తున్నారు. ఈ నేప్యథంలో కొత్త ఏడాదిలో తొలిసారిగా చమురు ధరలు 4% పెరిగాయి. బ్రెంట్ క్రూడ్ ధర బ్యారెల్ 80.71 డాలర్లకు చేరింది. మున్ముందు ఇవి ఇంకా పెరిగే అవకాశాలున్నాయి. ముడి చమురు బ్యారెల్‌కు 10 డాలర్లు, సహజవాయువు ధర 25% మేర పెరగొచ్చని చమురు రంగ నిపుణులు అనుమానిస్తున్నారు. అమెరికా వెస్ట్ టెక్సాస్ క్రూడ్ ధర 2.79 శాతం పెరిగి బ్యారెల్ 74.03 డాలర్లకు చేరింది. ద్రవ్యోల్బణం ఇటీవల తగ్గుముఖం పడుతుండటంతో పలు దేశాలు ఊపిరి తీసుకుంటున్నాయి. ఈ దశలో చమురు ధరల పెరుగుదలతో ఆర్థిక పరిస్థితి మరింత దిగజారవచ్చనే ఆందోళన వ్యక్తమవుతోంది. క్రూడాయిల్ ధరలు పెరిగితే ఆ ప్రభావం అంతటా ఉంటుంది. ఎర్రసముద్రం ద్వారా వర్తక, వాణిజ్యం ఎంతో కీలకం. సముద్ర వాణిజ్యంలో 30 శాతం ఈ మార్గం గుండానే జరుగుతోంది. ఎర్రసముద్రం మీదుగా 14 ట్రిలియన్ డాలర్ల విలువైన సరుకు రవాణా సాగుతోంది. పశ్చిమాసియా, యూరప్ మధ్య వర్తక, వాణిజ్యానికి అతి దగ్గర సముద్ర మార్గం ఇదే. ఇంగ్లిష్ చానెల్, పనామా కాల్వ తర్వాత అత్యంత బిజీగా ఉండే రూట్ కూడా ఇదే. 2021లో సూయిజ్



కెనాల్ మూతపడినప్పుడు అంతర్జాతీయంగా 9.6 బిలియన్ డాలర్ల విలువైన సరుకు రవాణా నిలిచిపోయింది. ఇప్పుడు ఎర్రసముద్రంలో అలజడుల కారణంగా నౌకలు తమ మార్గాన్ని మళ్లించుకుంటున్నాయి. ఎర్రసముద్రం దక్షిణాన ఉన్న బాబ్ అల్-మండేబ్ జలసంధి గుండా రవాణాను నిలిపివేస్తున్నట్టు డానిష్ ఆయిల్ ట్యాంకర్ గ్రూప్ టార్మ్ ప్రకటించింది. మదరా సిల్వర్, హాఫీనియా థేమ్స్, ఫ్రీ స్పిరిట్, ఫ్రంట్ ఫ్యూజన్, గమ్స్‌నోరో తదితర ఆయిల్ ట్యాంకర్లు కూడా మార్గాన్ని మళ్లించుకోవడమో, రవాణాను నిలిపివేయడమో చేశాయి. దూరాభారం కారణంగా సరుకుల ధరలు పెరుగుతాయి. దీనికి చమురు ధరల పెరుగుదల తోడు అయితే పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించుకోవచ్చు.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at **SRI SHANTHI PUBLICCATIONS** H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. **EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609.** Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com